ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మున్ముందు మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

- ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు
- అమ్మ విజయమ్మకు బొత్స బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- మీడియా ముందు జగన్‌ను ఏకి పారేసిన వైఎస్ షర్మిల



➤ 2వ పేజిలో..

SATURDAY 11TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 24 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 11 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 24 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్దికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్ .. రేవంత్ నివేదిక సమర్పణ



న్యూఢిల్లీ,ఏప్రిల్10 జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్,

సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్

➤ మిగతా 2వ పేజిలో..

## నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్,ఏప్రిల్10 తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న ఆదివారం ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ, పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



## తదుపరి డిజిపిగా సివి ఆనంద్ ?

**ప్రభుత్వ పరిశీలనలో ఆయన పేరు**

హైదరాబాద్,ఏప్రిల్10 తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. 1991వ బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సి.వి. ఆనంద్ తెలంగాణ రాష్ట్ర తదుపరి పూర్తిస్థాయి డీజీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఇన్-చార్జ్ డీజీపీగా కొనసాగుతున్న బి. శివధర్ రెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయనుండటంతో, ఆ స్థానంలో శాశ్వత ప్రాతిపదికన కొత్త అధికారిని నియమించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నియామకం కోసం రాష్ట్రం పంపిన ఐదుగురు అధికారుల జాబితాను పరిశీలించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , ముగ్గురు అధికారులతో కూడిన ప్యానెల్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఆ జాబితాలో సి.వి. ఆనంద్‌తో పాటు కేంద్ర ఇంటలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్‌గా ఉన్న వినాయక ప్రభాకర్ ఆప్టే , తెలంగాణ జైళ్ల శాఖ డీజీగా ఉన్న సౌమ్య మిశ్రాల పేర్లు ఉన్నాయి. అయితే, ప్రస్తుత

➤ మిగతా 2వ పేజిలో..

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

- ఇప్పడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



2

## కాలిన నోట్ల కట్ట ల వ్యవహారం



**పదవికి రాజీనామా చేసిన జస్టిస్ యశ్వంత్ వర్మ**

న్యూఢిల్లీ,ఏప్రిల్10 అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఢిల్లీలోనితన నివాసంలో కాలిన నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోక్‌సభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీంతో లోక్‌సభ స్పీకర్ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ

➤ మిగతా 2వ పేజిలో..

## తిరోగమనంలో కాంగ్రెస్ పార్టీ



- తెలంగాణపై పట్టు కోల్పోయిన అధిష్టానం
- రేవంత్ చెప్పు చేతల్లో పిసిసి బందీ
- పదవుల కోసం అయితే అధికార పార్టీ వీడుతానా
- మీడియాతో జీవన్ రెడ్డి వెల్లడి

గజ్వేల్,ఏప్రిల్10 మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అనంతరం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు పీసీసీ చెప్పినట్లు సీఎం నడుచుకునేవారని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిందే పీసీసీ అమలు చేస్తోందని అన్నారు. కేసీఆర్‌తో దాదాపు 5 గంటలపాటు జీవన్‌రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన విషయంలో పీసీసీ తప్పు చేసి.. ఆ నింద ఏఐసీసీపై వేస్తోందన్నారు. నాకు 14 సార్లు బీ ఫామ్ ఇచ్చారంటే.. అది నా సమర్థతతోనే. కాంగ్రెస్ పార్టీ తిరోగమనంలో పయనిస్తోంది. కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి అని ప్రజల్లో చర్చ మొదలైంది. త్వరలో జగిత్యాలలో సభపెట్టి బీఆర్ఎస్‌లో చేరతానని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమైన టి.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని కడిగిపారేశారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని

➤ మిగతా 2వ పేజిలో..

## లెబనాన్‌లపై దాడుల్లో పౌరుల మృతిపై భారత్ ఆందోళన

- దేశ ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం
- గల్ఫ్ దేశాలతో చర్చలకు కేంద్రమంత్రులు
- విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్10 దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నా రని విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఈ మేరకు ఖతార్‌తో ఒప్పందం చేసుకొనేందుకు చర్చలు కొనసాగుతున్నాయన్నారు. అదే సమయంలో పొరుగు దేశాల ఇంధన అవసరాలనూ తీర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు వారాల క్రితం భారత్.. శ్రీలంకకు 38 మెట్రిక్ టన్నుల



పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేసినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు దేశ ఇంధన భద్రతను పటిష్టం చేసేందుకు మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని చెప్పారు. విదేశాంగ మంత్రి ప్రస్తుతం మారిషస్‌లో ఉన్నారని, అక్కడి నుంచి 11,12 తేదీల్లో యూఏఈలో పర్యటిస్తారని తెలిపారు. భారత్-యూఏఈ సంబంధాల బలోపేతంపై అక్కడి నాయకులతో చర్చిస్తారని అన్నారు. పెట్రోలియం మంత్రి సైతం ప్రస్తుతం ఖతార్‌లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. భారత్‌కు నమ్మకమైన ఇంధన సరఫరాదారుగా ఉన్న ఖతార్ సైతం భారత్‌తో ఇందన సహకారానికి కట్టుబడి ఉన్నట్టు తెలిపిందని వివరించారు. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో

➤ మిగతా 2వ పేజిలో..

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

మిగతా 2వ పేజిలో..

సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# కాలిన నోట్ల కట్టల వ్యవహారం

➢ మొదటి పేజి తరువాయి

కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. అంతకుముందు సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేసినా ఆయనకు చుక్కెదురైన విషయం తెలిసిందే. దీంతో ఇక లాభం లేదనుకుని ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

## డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

- మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు
- వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్10 తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగా ణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. 'లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్యకార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## తదుపరి డిజిపిగా సివి ఆనంద్ ?

డీజీపీ శివధర్ రెడ్డి పేరు ఈ సిఫార్సు జాబితాలో లేకపోవడంతో ఆయన పదవీ విరమణ అనివార్యం కాగా, సీనియారిటీ , రాష్ట్రంలో సుదీర్ఘ కాలం వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం దృష్ట్యా సి.వి. ఆనంద్ పేరుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో రెండుసార్లు

డీజీపీ పదవికి ఆయన పేరు పరిశీలనలోకి వచ్చినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల అవకాశం దక్కలేదు, కానీ ఈసారి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం శాశ్వత ప్రాతిపదికన ఆయన నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఈ నెల 14వ తేదీ తర్వాత వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ సి.వి. ఆనంద్ బాధ్యతలు చేపడితే, ఆయన పదవీ కాలం 2028 మే వరకు ఉంటుంది. మరోవైపు, మహిళా అధికారులకు కూడా ప్రాధాన్యత ఇస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఒక మహిళా డీజీ స్థాయి అధికారిని నియమించాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 13 నాటికి డీజీపీ నియామకంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో, త్వరలోనే రాష్ట్ర పోలీస్ శాఖలో ఈ కీలక మార్పు చోటుచేసుకోనుంది.

# తిరోగమనంలో కాంగ్రెస్ పార్టీ

➢ మొదటి పేజి తరువాయి

పేర్కొన్న ఆయన మోసపూరిత కాంగ్రెస్ పోవాలని, కేసీఆర్ మళ్లీ రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ తిరోగమనంలో పయనిస్తోందని జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌తో భేటీ అయిన జీవన్ రెడ్డి ఏప్రిల్ 20న పార్టీలో చేరుతున్నానని ప్రకటించారు. కొన్నాళ్లుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలతో కలత చెందాను. అందుకే.. బీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి పని చేయాలనుకుంటున్నా. నేను అధికార పార్టీలోకి వెళ్ళట్లేదు. రెండేళ్లలో 3 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు, ఇచ్చింది 17 వేల ఉద్యోగాలు. మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని అన్నారు, ఏమైంది?' అని జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు తాను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి బృందంతో కలిసి లంచ్ చేసిన కేసీఆర్ అనంతరం.. పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్ రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సానుకూలంగా స్పందించారని సమాచారం. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎందుకు వెళ్తున్నానో మీకే తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు. మిగిలిన రెండున్నరేళ్లు అయినా కాంగ్రెస్ సర్కార్ బాగా పని చేయాలని తాను కోరుకుంటున్నట్లు జీవన్ రెడ్డి చెప్పారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

హైదరాబాద్,ఏప్రిల్10 కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## లెబనాన్‌లపై దాడుల్లో పౌరుల మృతిపై భారత్ ఆందోళన

అంతర్జాతీయ సముద్ర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకుని రావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో ఎల్‌పీజీ, పెట్రోల్ ఇతర ఇంధన నిల్వలకు ఎటువంటి కొరతా లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ పేర్కొన్నారు. పెట్రోల్ బంకులలో తగినంత నిల్వలు ఉన్నాయని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే ఉందన్నారు. ఇకపోతే లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నట్టు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఉద్రిక్తలు తగ్గించి సంయమనం పాటించాలని కోరింది. అంతర్జాతీయ చట్టాల గౌరవం, పౌరుల రక్షణ అత్యంత ముఖ్యమని స్పష్టం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. లెబనాన్ ఈ ఒప్పందం పరిధిలోకి రాదని ఇజ్రాయెల్ వాదిస్తోంది. లెబనాన్‌పై దాడులు ఆపకుంటే అమెరికాతో శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరిస్తోంది.'లెబనాన్‌పై దాడుల్లో పెద్దసంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. యూఎన్ఐఎఫ్ఐఎల్‌కు ట్రూప్ కంట్రిబ్యూటింగ్ దేశంగా లెబన్‌నాన్‌లో శాంతి, భద్రతలకు భారత్ ఎంతో వెచ్చిస్తోంది. జరుగుతున్న పరిణామాలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. పౌరుల రక్షణ, అంతర్జాతీయ చట్టాలు, దేశాల సౌర్వభౌమాధికారాన్ని గౌరవించాలని కోరుతున్నాం . భారతదేశం ఎప్పుడూ పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. లెబనాన్‌లోని భారత పౌరుల భద్రతను అక్కడి ఇండియన్ ఎంబసీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది' అని విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో తెలిపారు. పశ్చిమాసియాలో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్నామని, గల్ఫ్ ప్రాంతాల్లోని దేశాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు సాగిస్తున్నామని జైశ్వాల్ తెలిపారు.

# మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

- అప్పుడు మూడు రాజధానులని ఎందుకు అన్నారు
- ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుకైనా పేర్చారా
- ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు
- పులివెందులకు అవి గొడ్డలి పేరు పెట్టాలి
- అమ్మ విజయమ్మకు బొత్స బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- మీడియా ముందు జగన్‌ను ఏకి పారేసిన వైఎస్ షర్మిల

విజయవాడ,ఏప్రిల్10 ఏపీ రాజధాని అమరావతికి జగన్ పేరుతో 'మావిగన్' సరే.. పులివెందులకు అవినాశ్ పేరుతో ' అవి గొడ్డలి' అని పెట్టాల్సిందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎద్దేవా చేశారు. జగన్ పేరులో గన్ ఉందని, అవినాశ్ పేరులో వినాశనం ఉందన్నారు. ' ఎంతసేపూ నరకాలి.. చంపాలి.. నాశనం చేయాలి' ఇదే వైకాపా సిద్ధాంతమని మండిపడ్డారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువేనన్నారు. మావిగన్.. ఎంతసేపూ గన్‌లు, గొడ్డళ్లేనా? ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చారు. ఇప్పుడు అమరావతి వద్దట.. మావిగన్ పెడతారట. పులివెందుల పేరు బదులు 'అవి గొడ్డలి' అని పెట్టండి. మావిగన్ అద్భుత ఆలోచనైతే.. ఐదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేదు. మావిగన్‌కు తక్కువ ఖర్చు అయితే.. మూడు రాజధానులు ఎందుకన్నారు? జగన్ ఐదేళ్లు నిద్రపోయారా? మావిగన్ మీద మా వైఖరి అడుగుతున్నారు. ఎవరైనా జోక్ వింటే బిగ్గరగా నవ్వుతారు.. మా నవ్వే 'మావిగన్' మీదున్న అర్థం. అమరావతిపై కాంగ్రెస్ వైఖరి ఇప్పటికే స్పష్టంగా చెప్పాం. పార్లమెంట్‌లోనూ మద్దతిచ్చాం. అమరావతి కట్టడం కేంద్రం బాధ్యత అని చెప్పాం. విభజన హామీలు నెరవేర్చాలని చెప్పాం.

## 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభ

- ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెసిఆర్
- కెసిఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పకోనున్న జీవన్
- మాజీమంత్రులు కొప్పుల, ఎల్. రమణల వెల్లడి

గజ్వెల్,ఏప్రిల్10 కాంగ్రెస్‌ను వీడిన టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం ఖాయమైంది. శుక్రవారం ఎర్రవల్లిలో గులాబీ అధినేత కేసీఆర్ ను కలిసిని జీవన్ రెడ్డి ఏప్రిల్ 20వ తేదీన పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. కేసీఆర్ సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకోనున్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నందున జగిత్యాలలో తమ ప్రాబల్యాన్ని చాటేందుకు భారీ బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ భావిస్తోంది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా రావాల్సిందిగా కేసీఆర్‌ను జీవన్ రెడ్డి ఆహ్వానించారు. కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి బృందంతో కలిసి లంచ్ చేసిన కేసీఆర్ అనంతరం.. పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్ రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సానుకూలంగా స్పందించారని సమాచారం. బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు టి. జీవన్ రెడ్డికి ముహూర్తం ఖరారు అయింది. ఏప్రిల్ 20వ తేదీన జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ఆ పార్టీ నేత కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. ఈ సభలో బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి చేరతారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌తో కొప్పుల ఈశ్వర్, ఎల్ రమణ సమావేశమయ్యారు. అనంతరం వీరు విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి చేరతారని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు శనివారం జగిత్యాలలో స్థలాన్ని పరిశీలిస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో రైతు సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై ఈ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వివరించారు.

## పని జరిగే ప్రాంతాల్లో టెంటు త్రాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉంచాలి



**కాళిందిని**

ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 10(అక్షరం న్యూస్)ఉపాధి హామీ పనులు చేసే ప్రాంతాలను ఉపాధి కూలీల కోసం టెంటు త్రాగునీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిశీదిని అన్నారు శుక్రవారం ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుచున్న పంట కాలువ పనులను పరిశీలించారు అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడుతూ సమయానికి నీడ నీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎండ చాలా తీవ్రతగా ఉండటం వల్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని జాగ్రత్తలు తీసుకునే విధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆదేశించినారు. అలాగే కొలనూర్ గ్రామ పంచాయతీలో 600 జాబ్ కార్డులకు గాను 177 మంది మాత్రమే హాజరు అగుచున్నారు కావున కూలీలను పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వి అనిల్ రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఓదెల ఎన్ జనార్ధన్ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఏ శంకర్ ,పంచాయతీ కార్యదర్శి , యం స్వప్న,కొలనూర్ మేటి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## రేపు ఇంటర్ ఫలితాలు, ఈ సారి ప్రత్యేకంగా - ఎలా తెలుసుకోవాలంటే..!!

అక్షరం ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్. ఫలితాల డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఇంటర్ బోర్డు అధికారులు ఈ సారి వీలైనంత త్వరగా ఫలితాలు ప్రకటించాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా పరీక్ష లు పూర్తయిన వెంటనే వాల్యుయేషన్ ప్రారంభించారు. నిర్ణీత సమయంలోనే పూర్తి చేసారు. కాగా, ఫలితాల తేదీల పైన భిన్న వాదనలు వచ్చాయి. వీటి పైన ఇంటర్ బోర్డు స్పష్టత ఇచ్చింది. ఇక.. ఇప్పుడు అధికారికంగా ఫలితాల వెల్లడి పైన స్పష్టత వచ్చింది. ఫలితాలు ప్రకటించే సమయం లోనే మార్కులు అధికారికంగా అందుబాటులో ఉంచనున్నారు.

ఇంటర్ పరీక్షా ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి.

ఒక వేళ రేపు సాధ్యం కాకుంటే ఒక రోజు ఆలస్యంగా ఆదివారం ఫలితాలను విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందు కోసం తుది కసరత్తు జరుగుతోంది. తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 25న ప్రారంభమైన ఈ పరీక్షలు మార్చి 18తో ముగిశాయి. సమాధాన పత్రాల మూల్యాంకనం గత నెలాఖరు లోనే పూర్తి చేసారు. అన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణులై కేవలం ఒక సబ్జెక్టులో ఒకటి రెండు మార్కులతో ఫెయిలైన విద్యార్థుల సమాధానపత్రాలను ఈసారి మళ్లీ మూల్యాంకనం చేశారు. ఈ ప్రక్రియ కూడా ఇటీవలే ముగిసింది. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి తీసుకుని ఫలితాలను ఈనెల 11న విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు.

## రామగుండం యువతకు శుభవార్త -- పోటీ పరీక్షల కోచింగ్‌కు ఎన్టిపిసి ఉచిత శిక్షణ




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
: స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు ఎన్టిపిసి లిమిటెడ్ రామగుండం యూనిట్ సాంఘిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఆరు నెలలపాటు ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించింది. ఈ కార్యక్రమాన్ని స్థానికంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దీప్తి మహిళా సమితి సహకారంతో అమలు చేయనున్నారు.ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ తీవ్రమవుతున్న నేపథ్యంలో, సరైన మార్గదర్శకం లేక చాలా మంది గ్రామీణ యువత వెనుకబడుతున్నారని భావించిన సంస్థ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన అభ్యర్థులకు ఇది ఎంతో ఉపయోగపడనుందని అధికారులు పేర్కొన్నారు.ఈ కోచింగ్ కార్యక్రమంలో సాధారణ అధ్యయనాలు, గణితం, రీజనింగ్, కరెంట్ అఫైర్స్ వంటి అంశాలపై నిపుణులచే శిక్షణ అందించబడుతుంది. అభ్యర్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు మాక్ టెస్టులు, ప్రత్యేక క్లాసులు కూడా నిర్వహించనున్నట్లు సమాచారం.ఆసక్తి గల అభ్యర్థులు అందించిన ా= కోడ్‌ను స్కాన్ చేసి తమ నమోదు పూర్తి చేసుకోవచ్చు. అయితే పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు అందుబాటులో ఉండటంతో, ముందస్తుగా నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ఈ కార్యక్రమం ద్వారా రామగుండం ప్రాంత యువతలో పోటీ పరీక్షలపై అవగాహన పెరగడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానికుల ప్రాతినిధ్యం కూడా పెరుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కి నూతన నాయకత్వం ఎంపిక

- **బ్రాంచి కార్యదర్శి గా రంగు శ్రీను,**
- **సహాయ కార్యదర్శి గా మాదన మహేష్ ల ఎంపిక.**



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కమిటీ సమావేశం గురువారం సాయంత్రం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు కామ్రేడ్ సంకె అశోక్ గారి అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో సేవ్ సింగరేణి పోరు జాత కార్యక్రమం పై మరియు సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాట కార్యక్రమం గురించి చర్చ జరిగింది. అనంతరం అర్జీ వన్ బ్రాంచి కమిటీ కి బ్రాంచి కార్యదర్శి గా కామ్రేడ్ రంగు శ్రీను ను మరియు సహాయ కార్యదర్శి గా కామ్రేడ్ మాదన మహేష్ లను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా యూనియన్ బాధ్యతలు స్వీకరించిన నాయకులకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ కు పెరుగుతున్న ఆదరణ

- **రవి యాదవ్ ఆధ్వర్యంలో పలువురు చేరికలు**



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి ఏప్రిల్ 10:
శేరిలింగంపల్లి లో బీఆర్ఎస్ వైపు పెరుగుతున్న ప్రజా విశ్వాసం, గోపీనగర్, సుదర్శన్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారబోయిన రవి యాదవ్ సమక్షంలో అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం భీమేష్ , గౌతమ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నూతన సభ్యులకు మారబోయిన రవి యాదవ్ పార్టీ కండువా కప్పి హృదయపూర్వక స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, అదే నమ్మకంతో ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే ఎన్. రాములు, సురేష్, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, సత్యనారాయణ, రాజు చారి, బల్ రాజ్, కిట్టు, అజయ్ కుమార్ గౌడ్ , నరేష్ , పవన్ , శ్రీకాంత్ , పునీత్, అజయ్ సాయితేజ, అబ్దుల్ ,శివ ,అనీష్ , నగేష్ , సాయికుమార్, సాయి కమల్ , వంశీ, తదితరాలు పాల్గొన్నారు.



### ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న

## పంచింగ్ మిషన్ గేట్ ఎంట్రీ సమస్యలపై ఈడీకి వినతిపత్రం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు పంచింగ్ మిషన్, గేట్ ఎంట్రీ, ఎగ్జిట్, రోడ్డు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కి మెమోరండం సమర్పించారుఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి యాకూబ్ గేట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్టీపీసీ రామగుండం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సుమారు 3500 మంది కార్మికుల క్షేమం మరియు సౌకర్యార్థం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని,గేట్ నెం. 2 వద్ద ఉన్న ఇన్/అవుట్ పంచ్ మెషిన్లు సాంకేతిక సమస్యల వల్ల సరిగ్గా పనిచేయడం లేదనీ,దీనివల్ల ఉదయం షిఫ్టు సమయంలో భారీగా రద్దీ ఏర్పడి, కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.గతంలో లాగా ఈ పంచ్ పాయింట్లను గేట్ మధ్యలో కాకుండా, పక్కనే ఉన్న ప్రత్యేక గదిలోకి మార్చినట్లయితే కార్మికులు సాఫీగా విధులకు హాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం ఉన్న అవుట్ గేట్ చాలా ఇరుకుగా ఉండటం వల్ల విధులకు వచ్చి, వెళ్లేటప్పుడు తోపులాట జరుగుతుందని, ముఖ్యంగా సైకిళ్ళు, బైక్‌లు మరియు నడిచి వెళ్లే కార్మికులు ఒకే చిన్న గేట్ నుండి వెళ్లడం ఇబ్బందిగా ఉందన్నారు.కావున, వాహనాలకు మరియు కాలినడకన వెళ్లే వారికి వేర్వేరుగా ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్లను ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే గేట్ నెం. 2 నుండి రాజీవ్ రహదారి (కాకతీయ కమాన్) వరకు ఉన్న రహదారి పూర్తిగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని, ఈ రోడ్డు గూండా విధులకు హాజరయ్యే కార్మికులు తరచుగా ప్రమాదాల బారిన పడుతున్నారని, కార్మికుల భద్రత దృష్ట్యా ఈ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించడానికి తగిన ఆదేశాలు జారీ చేయగలరని విజ్ఞప్తి చేశారు.యూనియన్ ఉపాధ్యక్షులు దండ రాఘవరెడ్డి, కోశాధికారి ఏ రమేష్, నాయకులు కే మల్లేష్,కే రాజకుమార్, టి రవీందర్, ఎండి షమీం, కె పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం సమీపంలోని మల్యాలపల్లి సబ్‌స్టేషన్ ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తూ కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో అహర్నిశలు శ్రమిస్తున్న సుమారు 20 వేల మంది విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తూ రాష్ట్రానికి సేవలందిస్తున్న ఆర్టిజన్లను పాత ఏపీ ఎస్ఈబీ నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని, వారిని రెండో శ్రేణి కార్మికులుగా చూడటం అన్యాయమని విమర్శించారు.గతంలో 1998 నుంచి 2014 వరకు విద్యార్హతల ఆధారంగా కార్మికుల కన్వర్షన్ ప్రక్రియను అమలు చేసిన ప్రభుత్వం, ప్రస్తుతం అదే విధానాన్ని కొనసాగించకపోవడం విచారకరమని ఆమె పేర్కొన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.అలాగే 12(3) ఒప్పందాన్ని వెంటనే అమలు చేస్తూ తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఒకే సంస్థలో రెండు రకాల చట్టాలు అమలు చేయడం సరికాదని, సమాన పనికి సమాన గౌరవం ఇవ్వాలని ఆమె అన్నారు. ఆర్టిజన్ల డిమాండ్లు నెరవేర్చకపోతే అసెంబ్లీ నుంచి సెక్రటేరియట్ వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీజేపీ అండగా నిలుస్తుందని, వారి హక్కుల కోసం ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొంటామని కందుల సంధ్యారాణి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్యతో పాటు అంకరి భరత్, పరకాల మురళి, బండారి శ్యామ్ పటేల్, చిలువేరు కుమార్, జక్కన బాలు, శిలారపు కళ్యాణ్, వెంకటేష్, ఏరుకొండ తిరుపతి, అల్వేరి గౌరీ శంకర్, శ్రీనివాస్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.





## 30 లోపు ఆస్తి పనులు చెల్లిస్తే ఐదు శాతం రాయితీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఈ ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను ఈనెల 30 లోపు చెల్లించినవారికి ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఐదు శాతం రాయితీ ఉందని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు ముగిసేలోగా ఐదు శాతం రాయితీతో 2026-27 ఆర్థిక సంవత్సరపు ఇంటి పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.ఈ మేరకు పన్ను చెల్లించే వారి సౌలభ్యార్థశీ ప్రభుత్వ సెలవు దినాలైన రెండవ శనివారం , ఆదివారాల్లో కూడా పన్ను వసూలు చేసే సిబ్బంది యధాతథంగా పని చేయడంతో పాటు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్లు కూడా తెరిచివుంటాయని తెలిపారు.

## ఎలకలపల్లి గేట్ జీపీ ప్రాంతంలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం నగర పరిధిలోని ఎలకలపల్లి గేట్ జీపీ ప్రాంతంలో చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఈ ప్రాంతంలో మురుగు నీరు వెళ్లేందుకు సరైన అవుట్‌లెట్ లేకపోవడంతో ఇండ్ల నుంచి వచ్చే నీరు ఒకే చోట చేరి చెరువును తలపించేలా నిల్వ ఉండేది. దీంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తగా, ముస్లింల ఇళ్ల పక్కన ఉన్న ప్రదేశంలో నీరు నిల్వ ఉండటంతో కాంపౌండ్ గోడ కూడా కూలిపోయింది.ఈ సమస్యను 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి మేయర్ మహంకాళి స్వామి దృష్టికి వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించిన మేయర్ తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు.దీంతో మున్సిపల్ సిబ్బంది స్థానిక కార్పొరేటర్ సహకారంతో జెసిబి సహాయంతో అక్కడ నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించి, కొత్తగా అవుట్‌లెట్ కాలువను ఏర్పాటు చేశారు. దీంతో ఎన్నాళ్లుగానో బాధిస్తున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్, మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, బండి సాయి కు స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రాంతంలో శుభ్రత మెరుగుపడటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## టీబీ స్క్రీనింగ్ క్యాంపులో 152 మందికి వైద్య పరీక్షలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 10:
ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని కంచనపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన టీబీ స్క్రీనింగ్ క్యాంప్ లో 152 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి. 48 మందికి ఎక్సరే తీశారు. కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.స్రవంతి, సీహెచ్ ఓ డి.రామ్ కిషన్, సూపర్వైజర్ సులోచన, ఎంఎహె పి స్వర్ణకుమారి, విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, రాణి, టీబీ క్యాంపు ఇన్చార్జి చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి..

- **యువతకు క్రీడా పరికరాల పంపిణీ**

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 10(అక్షరం న్యూస్ )
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ తిరుపతిరావు, సీఐ వినయ్ కుమార్ సూచనలతో కొత్తగూడ మండల పరిధిలో పోలీసుల సామాజిక బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పెగడపల్లి మరియు గోవిందపురం గ్రామాల్లోని యువతకు, విద్యార్థులకు స్థానిక ఎస్ఐ రాజ్ కుమార్ క్రీడా పరికరాలను అందజేశారు.?ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ.... యువత శారీరక దృఢత్వం కోసం క్రీడల్లో రాణించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం. జిల్లా ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక కార్యక్రమాల్లో కూడా భాగస్వాములవుతామని అన్నారుపోలీసుల చొరవను చూసి పెగడపల్లి, గోవిందపురం గ్రామ ప్రజలు మరియు యువత హర్షం వ్యక్తం చేశారు. క్రీడల పట్ల తమను ప్రోత్సహిస్తున్నందుకు పోలీసు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంజయ్య నగర్ డివిజన్ సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం

- డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్




శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి ఏప్రిల్ 10: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి అంజయ్య నగర్ డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్ డిప్యూటీ కమిషనర్ ఎన్. బాలకృష్ణ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, రాజీవ్ నగర్, బంజారా నగర్, గుల్షన్ నగర్, పీజేఆర్ నగర్ ప్రాంతాల్లో వీధి దీపాల కొరతపై ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, వెంటనే అవసరమైన చోట్ల వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్ సమస్యపై కూడా వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా అంజయ్య నగర్ స్మశాన వాటిక అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నందున, అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని వినతిలో పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ ఎన్. బాలకృష్ణ ఈ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, వీటన్నింటినీ త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ సురేష్ సాగర్, పి. లక్ష్మయ్య సాగర్, రామకృష్ణ సాగర్, రోహిత్ సాగర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.




## బీసీ ధర్మదీక్షకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి ఏప్రిల్ 10:

బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయంలో పూలే భవన్లో బీసీల ప్రధాన డిమాండ్లపై రామచంద్ర యాదవ్ చేస్తున్న బీసీ రక్షణ చట్టం అమలు, బీసిలకు 1000 ఎకరాలు భూమి కేటాయింపు, నిధులు ఉద్యోగాలు స్థానిక సంస్థల చట్టసభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు అమలు చేయాలని చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. బీసీ డిమాండ్లపై బీసీల హక్కుల కోసం బోడ రామచంద్ర యాదవ్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు బీసీ సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలియజేయాలని భేరి రామచందర్ యాదవ్ అన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలోఎర్రగుంట్ల వెంకటేష్ యాదవ్, పల్నాడు వెంకటేష్ యాదవ్ బిల్డర్ రమణ యాదవ్, కృష్ణ గౌడ్, రమేష్ పద్మశాలి నేత, పాములేటి యాదవ్, రాజు ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం కిషోర్, రజక సంఘం కిరణ్ ఇతరులు పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.



# భార్య, ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందుతుడు అరెస్ట్..

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -10(అక్షరం న్యూస్ )

జిల్లాలో సంచలనం రేపిన భార్య, ఇద్దరు చిన్నారుల మృతికి సంబంధించిన కేసులో 14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడు బోయిని ఆంజనేయులు ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు. ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు 2007లో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5), నైపుణ్య(2) ఉన్నారు. 2012లో భాగ్యలక్ష్మి మూడోసారి గర్భవతిగా ఉన్న సమయంలో, మళ్లీ అమ్మాయి పుడుతుందనే అనుమానంతో భర్తతో పాటు అత్తమామలు ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వేధింపులను తట్టుకోలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై అప్పట్లో కేసు నమోదు కాగా, నిందితుడు ఆంజనేయులు అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. కోర్టు అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జిల్లా టాస్క్‌ఫోర్స్, ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

### పోలీసులకు ఎల్లవ్వ కృతజ్ఞతలు..

భాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ తన కూతురు మరియు మనవరాళ్లను హత్య చేసిన అంజనేయులు ను పట్టుకోవడంలో 14 సంవత్సరాల నుండి న్యాయం కోసం తిరుగుతున్నానని జిల్లా ఎస్పీ కి ఈ నెల 6 వ తేదీన పిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్పీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేవలం మూడు రోజుల్లోనే నిందితుడు అంజనేయులను అరెస్ట్ చేయడం పట్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే దిశగా వేగంగా ముందడుగు పడింది. ఈ సందర్భంగా ఎల్లవ్వ జిల్లా పోలీసుల తక్షణ స్పందనకు, నిందితుడిని త్వరగా పట్టుకోవడానికి కృషి చేసిన ప్రత్యేక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



నిందితుడిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్, ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి..

- న్యాప్స్ క్యాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /ఏప్రిల్-10(అక్షరం న్యూస్)

క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనే యువకులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని న్యాప్స్ క్యాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురు గా నిర్వహిస్తున్న కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, స్థానిక తెరాస నేతల తో కలసి ఆయనప్రారంభించారుఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే టోర్నమెంటులో 12 మండలాలు,



2 మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గెలిచిన జట్టుకు రూ. 50వేలు క్యాష్ ప్రైజు, రన్నర్ జట్టుకు రూ. 20వేల ప్రైజ్ మనీ ఉంటుందన్నారు. ప్రతీ మండలం నుంచి రెండు జట్లు, మొత్తంగా జిల్లా స్థాయిలో 32 జట్లు పోటీ పడనున్నట్లు తెలిపారు. ఈ నెల పదో తేదీ నుంచి 17వరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల, మున్సిపాలిటీ స్థాయిలో లీగ్ మ్యాచులు నిర్వహిస్తారని, 18 నుంచి 25 తేదీ వరకు జిల్లా కేంద్రంలో పోటీలు ఉంటాయని చెప్పారు. పోటీల్లో గెలుపోటములు సహజమని చెప్పారు. ఈ కార్యక్రమంలోటి ఎస్ పి ఎస్ సి మాజీ సభ్యులు డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు,ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఏ ఎం సి చైర్మన్, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు,ముస్తాబాద్ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్, మాజీ ఏ ఎం సి చైర్మన్లు యాది మల్లేష్, శీలం జనా బాయి ,మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య మాజీ మండల కో అప్షన్ మెంబర్ అన్వర్,ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, ముస్తాబాద్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చిగురు నరేష్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, గాడిచర్ల దేవయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మెంగని మనోహర్,ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి ముస్తాబాద్ పట్టణ మాజీ అధ్యక్షులు రచమడుగు సంతోష్ రావు,గూడూరి భరత్, పార్టీ నాయకులు పడిగే ఆంజనేయులు,కోడె శ్రీనివాస్ , పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిదిపేట వెంకటేష్,బద్ది పడిగే నందు, వార్డు మెంబర్లు మోతె రవీందర్, శీలం పద్మ వెంకటేష్, శివ కేశవ ఆలయ చైర్మన్ శేరయ్య, ముక్క మల్లయ్య గణేష్,యాదగిరి ఎండీ జాహింగిర్, ప్రశాంత్,అమర్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల నర్సింలు వెంకటేష్,బాలయ్య ,వంగూరి దిలీప్, పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -10(అక్షరం న్యూస్ )

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లో 2026-27కు విద్య సంవత్సరాము కు గాను రెగ్యులర్ జూనియర్ కాలేజీలు, సీవోఐలు, వృత్తివిద్య, సైనిక కాలేజీల్లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ముస్తాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలుర) ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారిక వెబ్?సైట్? ద్వారా..దరఖాస్తులు సమర్పించాలనుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్? ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో 2026 మార్చిలో నిర్వహించిన రాజ పరీక్షలకు హాజరైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సంబంధిత గురుకుల విద్యాసంస్థలను లేదా అధికారిక వెబ్‌సైట్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు గడువు తేదీలోగా దరఖాస్తు చేసువాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ నెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు వారికి కావలసిన అన్ని సౌకర్యాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వేసవి దాహార్తి తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

స్వచ్ఛంద సంస్థలు , వివిధ అసియేషన్స్, సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె. అరుణశ్రీ అన్నారు. వార్డు అధికారులతో శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎవరూ ముందుకు రాని చోట నగర పాలక సంస్థ ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేద్దామని అన్నారు. చలివేంద్రం అవసరమున్న ప్రాంతాలను గుర్తించి జాబితా ఇవ్వాలని కోరారు. కాగా ఏప్రిల్ 30 లోపు చెల్లించిన వారికి అస్తిపన్నుపై ఐదు శాతం రాయితీకి విస్తృత ప్రచారం కల్పించి వసూళ్లు పెంచాలని అన్నారు. .మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాల జాబితా ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ పథకం లబ్దిదారులను చైతన్య పరిచి త్వరితగతిన ఇళ్ల నిర్మాణం ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు. స్థలాలు కేటాయించిఉన్న వారిని ఎల్ 2 నుండి ఎల్ 1 కేటగిరీలో చేర్చాలని అన్నారు. జన గణన హెచ్ ఎల్ బి పూర్తి చేయాలని అన్నారు. అమృతం యాప్ లో నల్లా కనెక్షన్ వివరాలు అప్ లోడ్ చేయాలని అన్నారు. శానిటేషన్ సిబ్బంది హాజరు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఎస్ ఇ గురువీర, ఇ ఇ రామన్, అసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఎ సి పి శ్రీహరి ,వార్డు అధికారులు, పాల్గొన్నారు.

# రైతుల మేలుకోసమే "మక్కల" కొనుగోలు కేంద్రాలు





- **పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ పథకం**
- **స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 10:

రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని పండుగ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ల క్ష్యమని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాలను



సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కంచనపల్లిలో రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుతో పాటు నిర్మాణం పూర్తయిన నాలుగు ఇందిరమ్మ ఇళ్లు, మార్కపెడ్ ద్వారా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రంను 21 ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం సెంటినరీ బాప్టిస్ట్ చర్చి 114వ వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. అంతకు ముందు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండలంలోని 37 మందికి రూ.12.52 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కంచనపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మక్క రైతులు ఎకరానికి రూ.20 వేలు నష్టపోతున్నారని గుర్తించిన ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, అభాగ్యులకు అండగా నిలుస్తున్న సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు ప్రభుత్వం అందిస్తున్న వరమని అన్నారు. కడుపేదరికంతో తల్లడిల్లుతున్న అనేక మంది వివిధ కారణాలతో ఆస్పత్రుల పాలై దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడతున్న వారిని ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అదుకుంటుందని అన్నారు. పేదల సొంత ఇంటి కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, సర్పంచ్ అబ్రహాం, ఉప స్పంచ్ మేకల జంపయ్య యాదవ్, అయితా జయరాములు, డిసీవో కొదండరాములు, మార్క్ పేడ్ డిఎం రంజిత్ కుమార్ రెడ్డి, పీఏసీఎస్ ఇన్చార్జీ వేణుగోపాల్, సిఇవో ప్రశాంత్. రాపోలు రాంమూర్తి, లోనే రవిందర్, రంగోజు ఈశ్వరయ్య, కొలిపాక మల్లేష్, పర్శ సిద్దేశ్, లింగాజీ, కోళ్ల రవి, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడి. గొరిగె రవి. తోటకూరి రమేష్, నీలం యువరాజ్, బోనాసి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కోడూర్‌లో వైభవంగా బీరప్ప-కామరాతి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం



జనగామ జిల్లా/?రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 10:

మండలంలో ని కోడూర్ గ్రామంలో శ్రీ బీరప్ప-కామరాతి స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలు నాలుగు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి.

శుక్రవారం విగ్రహాల నగర సంకీర్తన

ఉత్సవాల్లో భాగంగా గురువారం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభం కాగా, శుక్రవారం ఉదయం 8 గంటల నుండి గ్రామంలో విగ్రహాల నగర సంకీర్తన నిర్వహించనున్నారు. గ్రామ పురవీధుల గుండా మంగళవాయిద్యాల మధ్య విగ్రహాల ఊరేగింపు జరగనుంది.ముగింపు వేడుకలుశనివారం (ఏప్రిల్ 11) ఉదయం హోమం, జలాభిషేకం, పుష్పాభిషేకం, ధాన్యాభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఆదివారం (ఏప్రిల్ 12)శ్రవణ నక్షత్రయుక్త శుభలగ్నమందు ఉదయం 9:30 గంటలకు అక్కమ్మహంకాళి, బీరప్ప-కామరాతి, బుగ్గ పోచమ్మల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం జరగనుంది. అనంతరం మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కురుమ సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు ఈ కార్యక్రమంలో.ఉత్సవ కమిటీ సభ్యులు జోగు గట్టయ్య మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గొరిగే భాస్కర్,రేగు భాస్కర్,సానిక చంద్రయ్య,గొరిగే యాదయ్య,కొల్పుల వెంకన్న,భూష కుమార్,కౌడే వినోద్,కొల్పుల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు



## గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతను పెంపొందించడానికి మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లు మరియు రద్దీ ప్రాంతాలలో తనిఖీలను నిర్వహించి మద్యం సేవించి వాహనం నడుపుతున్న పలువురిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారుడ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో బ్రీత్ అనలైజర్ పరికరాల సహాయంతో డ్రైవర్లను పరీక్షించడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదు చేసి, అవసరమైన చోట వాహనాలను సీజ్ వేశారు. మద్యం సేవించిన తరువాత వాహనాలు నడపకూడదని, ఇది



ప్రమాదాలకు దారి తీస్తుందని, తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని సీఐ ఇంద్రసేనారెడ్డి విజ్ఞప్తి చేశారు.



## హిందూ సమ్మేళన నిర్వాహక కమిటీ

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షర న్యూస్ ), ఏప్రిల్ 10:

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిడిగొండ కేంద్రంగా నిర్వహించడానికి వివిధ గ్రామాల నుండి 18 మంది సభ్యులు గల నిర్వాహక కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నిడిగొండ గ్రామానికి చెందిన మిల్కూరి రేణుక, ప్రధాన కార్యదర్శిగా భాంజీపేటకు చెందిన గైని శ్రీనివాస్, కోశాధికారిగా కాట మహేష్, ప్రచార కార్యదర్శిగా జ్యోతి కిషోర్, కన్వీనర్లుగా గోపగాని శ్రీకాంత్, సిద్దార్థ, ఉపాధ్యక్షులుగా ఎలపాటి రాంరెడ్డి, గుజ్జుల కొంరాజి, మరాఠి జంపన గాజులపాటి అఖిల్, సంయుక్త కార్యదర్శులుగా చేవెల్లి వెంకన్న, పులి రామాంజనేయులు, కోనేటి శ్రీనివాస్, కొండ అశోక్, కార్యవర్గ సభ్యులుగా పెండల ప్రశాంత్, కొంగరి నర్సింగ రావు, బొంగు శ్రీధర్, సాంబాచారి ఎన్నికయ్యారు

## వెల్ది మోడల్ స్కూల్లో పోషకాహార కిట్ల పంపిణీ



జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 10:

మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో విద్యార్థినులకు పోషకాహార కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. మహిళా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోషక లోపం ఉన్న విద్యార్థినులకు కిట్లు అందజేశారు. పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రిన్సిపల్ శ్రీధర్ తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యా యులు కందగట్ల గణేష్, తుమ్మ రవి, శశి కుమారి, వసంత మాధురి, మాలతి సురేఖ లు పాల్గొన్నారు.

## ఊరేళ్లే ముందు ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

- **మందమర్రి పట్టణ ఎస్.ఐ గోపతి నరేష్**




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 10/ అక్షరం న్యూస్ - :

వేసవి సెలవుల దృష్ట్యా ప్రజలు విహారయాత్రలకు లేదా ఊర్లకు వెళ్లేటప్పుడు దొంగతనాలు జరగకుండా ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలని మందమర్రి పట్టణ ఎస్సై గొపతి నరేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. మీరు ఊరికి వెళ్లేటప్పుడు పక్కింటి వారికి సమాచారం ఇవ్వాలని మీరు ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా నమ్మకస్థులైన పక్కింటి వారికి లేదా స్నేహితులకు ఆ విషయం చెప్పి వెళ్లండన్నారు. విలువైన వస్తువులు ఇంట్లో నగలు, భారీ నగదు ఉంచడం సురక్షితం కాదనీ వాటిని మీతో పాటు తీసుకువెళ్లడం లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమనన్నారు. రాత్రి సమయంలో ఇంటి బయట ఒక లైట్ వేసి ఉంచడం వల్ల ఇల్లు నిర్మానుష్యంగా లేదనే భావన కలుగుతుందన్నారు. మీరు లేని సమయంలో ఇంటి ముందు వార్తాపత్రికలు లేదా పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూసుకోవాలన్నారు. (ఇది మీరు ఇంట్లో లేరని దొంగలకు సూచనగా మారుతుంది)

ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు మీ ప్రాంతంలో తిరుగుతున్నట్లు గమనించినా లేదా మీకు అత్యవసర సహాయం కావాలన్నా వెనుకాడకుండా మీ పరిధిలోని మందమర్రి పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని లేదా 100 కి డైల్ చేయాలన్నారు.

## ప్రజాపక్షపాతి రజబ్ అలీ ఆశయాలను కొనసాగిద్దాం


- **భూపోరాటాల ద్వారా పేదలపాలిట పెన్నిధిగా నిలిచిన నేత.**
- **నిరాడంబరత, నిజాయితీకి నిలువుటద్దం రజబ్ అలీ.**
- **ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సామాన్య జీవితం గడిపిన ఆలి.**
- **అసెంబ్లీలో అణగారిన వర్గాల గొంతుకగా రజబ్ అలీ గర్జన.**
- **రజబ్ అలీ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం.**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ ఏప్రిల్ 10/ అక్షరం న్యూస్ -:

: ప్రజాపక్షపాతి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరజీవి మహమ్మద్ రజబ్ అలీ ఆశయాలను నిరంతరం కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సుజాతనగర్ మాజీ శాసనసభ సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మహమ్మద్ రజబ్ అలీ 30వ వర్ధంతి శుక్రవారం జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రజబ్ అలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రజబ్ అలీ ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సామాన్య జీవితాన్ని గడిపిన గొప్ప నేత అని కొనియాడారు. సాయుధ పోరాట కాలంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అసెంబ్లీలో అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి, పేదవర్గాలు, బహుజనుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తుచేశారు. నేటి రాజకీయాల్లో విలువలు పడిపోతున్న తరుణంలో రజబ్ అలీ పాటించిన నైతికత, నిజాయితీ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేయడమే ఆయనకు అర్పించే నివాళి అని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, నాయకులు షాహీన్, అఫ్సర్, వినయ్, మోహన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలి పిన మాజీ జెడ్పిటిసి: షేక్ గయాజుద్దీన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 10/అక్షరంన్యూస్:

విద్యుత్ సంస్థలో పనిచేస్తు న్న ఆర్టిజన్ కార్మికుల సమ్మె శుక్రవారంతో మూడవ రోజుకు చేరుకుంది ఎల్లారెడ్డి డివి జన్ విద్యుత్ కార్యాలయం వద్ద తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు చే స్తున్న నిరవధిక సమ్మెకు ఎల్లారెడ్డి మాజీ జ డ్పిటిసిషేక్ గయాజుద్దీన్ తనపూర్తి మద్ద తును తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యుత్ కార్మికులన్యాయమై న డిమాండ్లను ప్రభుత్వంవెంటనే పరిష్క రించాలని కోరారు.

## జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 10/ అక్షరం న్యూస్ –:
జ్యోతిరావు పూలే 199వ జయంతినీ పురస్కరించుకొని ఆయన ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడుతున్నాయనీ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ మొయ్య రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్ లు అన్నారు. ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జ్యోతి రావు పూలే చేసిన సామాజిక సేవలు ముఖ్యంగా మహిళా విద్య, సమాన హక్కు కల్పించిజ్యోతిరావు పూలే భారతదేశంలో గొప్ప సామాజిక సంస్కర్తగా నిలిచారన్నారు. ఆయన మహిళల విద్య, దళితుల హక్కుల కోసం పోరాడుతూ సమాజంలో సమానత్వానికి పునాది వేశారన్నారు. ఈ జయంతి సందర్భంగా ప్రజలు ఆయన ఆలోచనలు, సేవలను గుర్తుచేసుకుంటూ సమాజంలో సమానత్వం, విద్య ప్రాముఖ్యతను పెంపొందించుకోవాలని పిలుపునిస్తున్నామన్నారు. మందమర్రి పట్టణంలో శనివారం సాయంత్రం 6:30 నిమిషాలకు ఆయన జీవిత చరిత్ర చలన చిత్రాన్ని మార్కెట్ సెంటర్ లో ప్రదర్శించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండిల్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పాత వీరస్వామి, కనకం రవీందర్, నెరువట్ల శ్రీనివాస్, పల్లె నర్సింగ్, సుందిళ్ల రాజయ్య ,అయిందాల సారయ్య ,శనిగారపు కుమార్,మూడారం శేఖర్, లు పాల్గొన్నారు.

## బి.ఎస్.పి పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జీగా కాదాసి రవీందర్




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 10/ అక్షరం న్యూస్ –:
బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహేన్జీ కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్జీలు, చీఫ్ సెక్టార్ ప్రభారీ గౌ.అతర్ సింగ్ రావు మాజీ ఎమ్మెల్సీ, చీఫ్ సెక్టార్ ప్రభారీ గౌ. సురేష్ ఆర్య ఆదేశానుసారం రాష్ట్ర కో–ఆర్డినేటర్ బి. చంద్రశేఖర్ ముదిరాజ్ సమాచార మేరకు జోన్ 2(వరంగల్ ) లో పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్గా తన వంతు బాధ్యతగా బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి, పార్టీ బలోపేతం చేయడానికీ ముందుకు వచ్చిన కాదాసి రవీందర్ ని నూతన పార్లమెంట్ ఇన్చార్జిగా నియమిస్తున్నట్లు బి ఎస్ పి తెలంగాణ యూనిట్ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకం నేటి నుండి అమలులో ఉంటుందని వీరు జోన్ చీఫ్ జోన్ ఇంచార్జిల పర్యవేక్షణలో పని చేస్తారన్నారు.

## గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన



మంచిర్యాల జిల్లా / మందమర్రి/ ఏప్రిల్ 10/అక్షరం న్యూస్ –:
8వ,పోషణ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా మందమర్రి దొరలబంగ్లా అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం పౌష్టికాహారం, రక్తహీనత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పాల్గొని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషకాహారం లోపంతో జరిగే అనర్థాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు,పిల్లలలో పోషకాహారలోపాన్ని నివారించడానికి సమతుల్య పోషకాహార తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవాటు చేసుకోవాలని, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు.15 రోజులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం మందమర్రి సెక్టార్ లోని అన్ని అంగన్వాడి సెంటర్ ల లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లోభాగంగా,గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, 0–6 సంవత్సరాల పిల్లల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంపై దృష్టి సారించాలని అన్నారు. 8వ, పోషణ్ పఖ్వాడా 2026 ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ డి.సంధ్య, జి. పద్మావతి, అంగన్వాడి ఆయా జి. సరోజ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయడమంటే ఇంకొకరి ప్రాణం కాపాడటమే

- **మందమర్రి ఏరియా జి.ఎం ఎన్. రాధాకృష్ణ.**

మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 10/ అక్షరం న్యూస్ –:
రక్తదానం చేయడం అంటే మరొకరి ప్రాణం కాపాడటమేనని మందమర్రి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ అన్నారు. మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకుని శుక్రవారం మందమర్రి ఏరియా సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలోని సి.ఈ.అర్ క్లబ్ లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధకృష్ణ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు పూలే, అంబేద్కర్ లని వారి జయంతులను పురస్కరించుకొని రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఒకరి ప్రాణాన్ని కాపాడే రక్తదానం మిన్న అని ఆయన పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సింగరేణి కార్మికులు, యువత మరియు అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు, వివిధ విభాగాల అధికారులు, యూనియన్ ప్రతినిధులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. రక్తదానం చేసినవారిని అభినందించి జి.యం. ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ డి.జి.యం(పర్సనల్) కె. కీరణ్ కుమార్ (డి.జి.యం ఐ.ఈ.డి) చంద్రమౌళి ఎస్.ఈ.(ఎస్సీ లైజన్ ఆఫీసర్) దాగం మల్లేష్ ఎఐటియుసి (బ్రాంచీ సెక్రటరీ బెల్లంపల్లి)
సింగరేణి ఎస్సీ మరియు ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం సభ్యులు కనుకుల తిరుపతి (ఎస్సీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ) దాసరి సుదర్శన్ (ఏరియా ఉపాధ్యక్షులు) నాయిని శ్రీనివాస్ (ఏరియా కార్యదర్శి) వి.శివ (ఎస్టీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్) ఎ.రవి కుమార్ (ఎస్టీ ఏరియా ప్రెసిడెంట్) బి.తిరుపతి (ఏరియా సెక్రటరీ) లు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /ఏప్రిల్10/అక్షరం న్యూస్:
నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీ నియర్ నాయకుడు కొమ్ము శేఖర్ ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకు న్న విషయాన్ని తెలుసుకున్న నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అతని ఇంటికి వెళ్లి పరామర్శించిఆరోగ్యపరిస్థితు లనుఅడిగితెలుసుకున్నారు ఈ కార్యక్ర మంలో ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ మాజీ వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షుడు నగేష్ మాజీ కౌన్సి లర్ విట్టల్ మాజీ కోఆప్షన్ సభ్యులు అంబ దాస్ నాగరాజు లక్ష్మణ్ నాయక్ తదితరు లు ఉన్నారు

## తల్లాడ హోమియో వైద్యశాలలోప్రపంచ హోమియోపతి దినోత్సవం..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 10 (అక్షరం న్యూస్ –:
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమం లో భాగంగా, తల్లాడ మండల ప్రభుత్వ హోమియో వైద్యశాలలో ప్రపంచ హోమియోపతి దినోత్సవం నిర్వహించారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ శ్యామ్యాల్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ హానిమాన్ జయంతి ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ నీలిమా అధ్యక్షత వహించారు. తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెరిక.నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఉపసర్పంచ్ కర్నాటి. లక్ష్మారెడ్డి పాల్గొని హానిమాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా పుట్టిన రోజు ను నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ హోమియోపతి వైద్యం వలన ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయడంలో పాత్ర అమోఘమని వివరించారు. ఉపసర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో యోగా అనేది ఒక ముఖ్యమైన ఒక భాగంగా చేర్చుకోవాలని హోమియోపతి వైద్యాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని సర్పంచ్ ఉపసర్పంచ్ కోరారు. మా వైపు నుంచి ఎటువంటి సహకారాలు అయినా అందిస్తామని సర్పంచ్, ఉపసర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంగరాల. వెంకటేశ్వర్లు , గ్రామ పెద్దలు హోమియో వైద్యశాల సిబ్బంది యోగా ఇన్స్ట్రక్టర్ అహ్మద్, గౌతమి, లలిత రామ్ ప్రసాద్, జాన్ బి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.మా ఆహ్వానాన్ని మన్నించి మొదటి సారి మా ప్రభుత్వ హోమియో వైద్యశాలకు విచ్చేసిన తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ని, ఉపసర్పంచ్ ని, తల్లాడ ప్రభుత్వ హోమియో వైద్యశాల డాక్టర్ నీలిమ మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు.




## జ్యువెలర్స్ షోరూం ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్/ఏప్రిల్ 10/అక్షరం న్యూస్:
నారాయణఖేడ్ మున్సి పల్ పట్టణంలోని బసవేశ్వర చౌక్ కరస్ గు త్తి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన కె సి జ్యువెలర్స్ షోరూంను నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారంతన చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్య క్రమంలో ఆయనతోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ బాణాపురం రాజు షా రుక్ ఖాన్ మహేష్ చౌహాన్ కౌన్సిలర్లు కృష్ణ చారిషేక్ మెహతాబ్ తదితరలుకాంగ్రెస్ పా ర్టీ నాయకులు పాల్గొన్నారు

## గోపాల పేట నరసింహారావు పేట గ్రామాలలో, పైప్ లైన్ మరమ్మతులు



ఖమ్మం జిల్లా /తల్లాడ / ఏప్రిల్ 10/ అక్షరం న్యూస్ –:
తల్లాడ మండల పరిధిలోని గోపాల్పేట నరసింహారావుపేట గ్రామాలలో పైప్ లైన్ లీకేజీ ల నివారణ పనులు శుక్రవారం సర్పంచ్ తాళ్ల సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందు ఉంటానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శిబు ఉషారాణి, ఉప సర్పంచ్ శనక్కాయలసత్యనారాయణ, పెద్ద నున్న తిరుమలరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఐపీఎల్ సీజన్‌లో బెట్టింగ్‌కు పాల్పడితే కేసులు తప్పవు

- బూర్గంపహాడ్ ఎస్సై మేడ ప్రసాద్ .. హెచ్చరిక.



భద్రాద్రి కొత్తగూడెం/ బూర్గంపహడ్ / ఏప్రిల్ 10/ (అక్షరం న్యూస్ –:

తల్లిదండ్రులు కూడా ఈ సమయంలో వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి ఇటువంటి వాటికి దూరంగా ఉంచే విధంగా ప్రయత్నం చేయాలి. అంతా అయిపోయిన తర్వాత బాధపడితే పోయింది తిరిగి రాదు అది ప్రాణమైన డబ్బైనా కావచ్చు

ప్రధానంగా

బూర్గంపహడ్ మండల పరిధిలో పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో బూర్గంపహడ్ ప్రధాన కేంద్రంలో అతిగా ఈ బెట్టింగ్ వ్యవహార నడుస్తుందని పారిశ్రామిక ప్రాంతంలో యువకులు ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతంలో భారీగా బెట్టింగ్ నడుస్తుందని విశ్వాసనీయ సమాచారం.

గతంలో ఐపీఎల్ బెట్టింగ్ వ్యవహారంలో డబ్బులు నష్టపోవడంతో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటన కూడా ఉన్నాయని అటువంటి పునరావృతం కాకుండా యువకులు బెట్టింగ్లకు దూరంగా ఉండాలని బూర్గంపహడ్ ఎస్ఐ మేడ ప్రసాద్ అన్నారు. ఐపీఎల్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని బూర్గంపహడ్ ఎస్ఐ మేడ ప్రసాద్ హెచ్చరించారు. . ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా కొందరు వ్యక్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మార్గాల్లో అక్రమ బెట్టింగ్ నిర్వహించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బెట్టింగ్‌లో పాల్గొనడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత తాత్కాలిక లాభాల కోసం ఇలాంటి చట్టవ్యతిరేక పనుల్లో పాల్గొనకూడదని సూచించారు. తమ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ఇటువంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టగలమని ఎస్ఐ మేడ ప్రసాద్ తెలిపారు. ఐపీఎల్ సీజన్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వేగంగా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి..
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..




ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 10 (అక్షరం న్యూస్ –:

జిల్లాలో నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫీనిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్లలో 10 ఏప్రిల్ నాటికి 1439 ఇండ్లు, 17 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 24 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 30 ఏప్రిల్ నాటికి మిగిలిన 2973 ఇండ్లు గృహ ప్రవేశాలకు పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 1912 ఇండ్ల నిర్మాణం ఇంకనూ ప్రారంభించలేదని, 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వెలుగుమట్లలో మంజూరు చేసిన 311, వివిధ మండలాల్లో మంజూరు చేసిన 101 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై కాన్వాయ్ ఆపి.. హమాలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి..

- బుద్దారం వద్ద మానవీయత చాటుకున్న మంత్రి ..
- క్యాన్సర్ బాధితుడికి అండగా ఉంటానని భరోసా..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 10/ (అక్షరం న్యూస్ –:

: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తనలోని మానవీయ కోణాన్ని మరోసారి చాటుకున్నారు. ఆపదలో ఉన్నామన్న సామాన్యుడికి 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి మండల పర్యటన నిమిత్తం వెళ్ళి ఖమ్మం తిరిగి వస్తున్న మంత్రి బుద్దారం గ్రామం సమీపంలో రోడ్డుపై ధాన్యం తూకం వేస్తున్న హమాలీలను చూసి తన వాహనాన్ని ఆపారు.

ప్రొటోకాల్ ఆడంబరాలు పక్కన పెట్టి నేరుగా హమాలీల వద్దకు వెళ్లిన మంత్రి వారితో కలిసి సరదాగా ముచ్చటించారు. "పనులు ఎలా జరుగుతున్నాయి? ఆదాయం సరిపోతుందా? ఇంట్లో అందరూ క్షేమమేనా?" అంటూ ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. మంత్రి స్వయంగా తమ వద్దకు వచ్చి పలకరించడంతో హమాలీలు ఆనందానికి లోనయ్యారు.





### నిమ్స్‌లో మెరుగైన వైద్యం అందిస్తాం..

ఈ సంభాషణలో భాగంగా ఓ హమాలీ తన సోదరుడు క్యాన్సర్‌తో పోరాడుతున్నాడని, వైద్యం చేయించుకోలేక అవస్థలు పడుతున్నామని తన ఆవేదనను మంత్రికి విన్నవించుకున్నాడు. ఆ మాట విన్న వెంటనే చలించిన మంత్రి.. "క్యాన్సర్ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందేలా చూస్తానని" హామీ ఇచ్చారు. వైద్యానికి అయ్యే ఖర్చుల విషయంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

### ప్రజానాయకుడంటే ఇలాగే ఉండాలి..

క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకుని, తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి తీరుపై హమాలీలు, స్థానికులు ప్రశంసల జల్లు కురిపించారు. సామాన్యుడి కష్టాన్ని గుర్తించే నాయకుడు ఉండటం తమ అదృష్టమని వారు హర్షం వ్యక్తం చేశారు.

# ఖజానాలో కష్టమున్నా.. సంక్షేమంలో రాజీ లేదు

- ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నా పేదల పథకాలు ఆగవు ..
- మంత్రి పొంగులేటి స్పష్టీకరణ.

ఖమ్మం జిల్లా / నేలకొండపల్లి / ఏప్రిల్ 10/ (అక్షరం న్యూస్ –:

: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్నప్పటికీ, నిరుపేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయబోదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.. "ప్రజల దీవెనలతో ఏర్పడిన ఈ ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తున్నాం. రాష్ట్ర ఖజానాపై ఆర్థిక భారం ఉన్నా సరే.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కోనాయిగూడెంలో రూ. 34 లక్షల వ్యయంతో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహ పాఠశాల, జూనియర్ కళాశాల భవన మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యతని, విద్యా సంస్థల బలోపేతానికి నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.





### సొంతింటి కల నెరవేరుస్తాం..

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఏప్రిల్ ఆఖరు లేదా మే మొదటి వారంలో రెండో విడత మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. అర్హులైన ప్రతి నిరుపేదకూ మూడు విడతల్లో పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. నాచేపల్లిలో: రూ. 23 లక్షలతో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ?నాచేపల్లి గ్రామంలో మొత్తంగా రూ. 2.69 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. ఈ పర్యటనలో భాగంగా 132 మంది బాధితులకు రూ. 45.66 లక్షల విలువైన చెక్కులను, అలాగే 27 మందికి కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. రైతులకు భరోసా కల్పిస్తూ ఇప్పటికే 25 లక్షల మందికి రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. పలువురి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.










# నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ఏప్రిల్ 10 / అక్షరం న్యూస్ –:
తల్లాడ నూతన కల్లు గ్రామం లో శెట్టిపల్లి భాస్కరవావు గృహప్రవేశ మహోత్సవం లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా విభాగం నాయకుడు అడపా అనిల్ చౌదరి పాల్గొని రిబ్బన్ చేసిన అడప అనిల్ చౌదరి వారికీ గిఫ్ట్ అందించి విషెస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వీరబాబు ముదిరాజ్, ఎస్ కె నాగుల్న?మీరా, గాంధీ, హుసేన్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గడపకూ సంక్షేమ కాంతి.. ప్రతి రైతుకూ ప్రభుత్వ భరోసా

- మంత్రి పొంగులేటి.
- కూసుమంచి మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుడిగాలి పర్యటన..
- రూ. 1.52 కోట్లతో ప్యాక్స్ గోదాముల ప్రారంభం..
- 191 మంది బాధితులకు రూ. 58.58 లక్షల సీఎంఆర్ఎఫ్ ఊరట..
- అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు..





ఖమ్మం జిల్లా/కూసుమంచి టౌన్/ఏప్రిల్ 10 / అక్షరం న్యూస్ –:
: రాష్ట్రంలో పేదల పక్షపాతిగా, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని నడిపిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన కూసుమంచి మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు.



**అన్నదాతకు 'భూ భారతి' రక్షణ..**

చేగొమ్మ గ్రామంలో రూ. 1.52 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాములను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించాం. ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారంగా సర్వే మ్యాప్‌లతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా 3.80 లక్షల మందికి అందజేశాం.



**వైద్యానికి పేదరికం అడ్డంకి కాకూడదు..**

కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో 191 మంది బాధితులకు రూ. 58.58 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. వైద్యం కోసం పేదవాడు అప్పుల పాలు కాకూడదన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని, అందుకే గతంలో కంటే రెట్టింపు నిధులను వైద్యానికి వెచ్చిస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్,



మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ,



వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 10/అక్షరం న్యూస్:
ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తుచేసుకున్న విద్యా ర్థులకు ఈనెల19న ప్రవేశ పరీక్ష ఉంటుం దని ప్రిన్సిపల్ గాంధీ శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు ఆరవ తరగతిలో అడ్మిష న్లు పొందుకోరే విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు789 తర గతులకు సంబంధించిన విద్యార్థులకు మ ధ్యాహ్నం రెండు గంటలకు ప్రవేశ పరీక్ష ఉం టుందని అన్నారు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఆన్లైన్లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి.. డాక్టర్ కాపా మురళి కృష్ణ



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 10 (అక్షరం న్యూస్ –:
వైరా పట్టణంలోని టీజీఆర్ఎస్ అండ్ జేసీ కళాశాలలో నిర్వహించిన ఏటీఎల్ ఎక్స్‌పో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను పరిశీలించిన డాక్టర్ కాపా మురళీకృష్ణ , వారి ప్రతిభను ప్రశంసించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ఏటీఎల్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు .విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సమాజ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేదిశగా ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కళాశాల యాజమాన్యాన్నిఅభినందించారు. ఈ కార్యక్రమలో ఏ ఎం ఓ పెసరప్రభాకరరెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వరావు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 10/అక్షరం న్యూస్: రైతులు కొనుగోలు కేంద్రా లను సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారె డ్డి మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్అన్నారు శుక్రవారంఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు లింగారెడ్డిపేట్ సొసైటి కార్యాలయంవద్ద మున్సిపల్ మెప్మా వారి ఆధ్వ ర్యంలోప్రభుత్వంచే ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ ఆ యన వరిధాన్యాన్ని తూకంచేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు లు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి మద్దతుధర పొందాలని సూచిం చారు ఏ గ్రేడ్ క్వింటాలుకు 2,389 బి గ్రేడ్ 2369 రూపాయలను ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందనితెలిపారురైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు రైతులుధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుగాదె తిరుపతి సిద్ధి శ్రీధర్ గుప్త కాంగ్రెస్ నాయకులు రఫీక్ శంకర్ డాక్టర్ శ్యామ్ సాయిరాం మాజీ స ర్పంచ్ వెంకటేశంఎఈ ఓ రాజాగౌడ్ మున్సి పల్ మెప్మా అర్పిలు భవాని స్వప్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ఏప్రిల్ 10 / అక్షరం న్యూస్ –:
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ గొల్లగూడెం నందు వీర్ల.వసంత–పార్వతి దంపతుల కుమారుడు మరియు జక్కుల. వసంత– సునీత దంపతుల కుమార్తె ప్రవీణ్ వెడ్స్ హిమబిందు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, మాజీ సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లింగం పిచ్చిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల కేశవరావు,నాగా జయరాం, సుగ్గల రాము, సుగ్గల రవి,సీ పి యం పార్టీ నాయకులు వీర్ల రమేష్, చింతలపూడి . సాయి,వీర్ల పట్టాభి ,మాజీ పెద్దమ్మతల్లి గుడి డైరెక్టర్ చిన వెంకట్రామయ్య మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం

- **ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు.**




పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 10 అక్షరం న్యూస్ –:
విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ రోడ్ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ చారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చెల్లోజు రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆత్మార్పణలు చేసుకున్న చరిత్ర విశ్వబ్రాహ్మణులదని,కానీ గత పాలకులు తమను కేవలం ఓటు బ్యాంకుగా చూసి మోసం చేశారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందని, అయితే అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా తమ ప్రధాన డిమాండ్ అయిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుపై స్పష్టత ఇవ్వకపోవడం విచారకరమన్నారు. తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయించడంతో పాటు పాలక మండలిని నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం బలోపేతంపై మాట్లాడుతూ 2021నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఎర్రోజు భిక్షపతి ఐదేళ్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో, రాష్ట్రంలోని 26 జిల్లాల అధ్యక్షులు, మండల కమిటీల సిఫార్సు మేరకు ఆయనను తిరిగి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కొత్తగా ఎన్నికలు నిర్వహించే వరకు ప్రస్తుత జిల్లా,మండల కమిటీలే యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడి,రాస్తారోకోలు వంటి ఉధృత పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. విశ్వకర్మలందరూ విభేదాలు పక్కనపెట్టి, ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ చారి, పట్టణ అధ్యక్షుడు నాగుల మల్యాల ప్రసాద్, జిల్లా, మండల కమిటీల ప్రతినిధులు అబ్బోజు కోటయ్య, నూతి రవీంద్ర చారి, ఎర్రోజు వీరస్వామి,అక్కనపల్లి కుమార్ తోపాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్ల రోడ్లు సమయానికి పూర్తి చేయాలి...కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి / టౌన్ ఏప్రిల్ 10/ అక్షరం న్యూస్ –:
పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఇంజనీరింగ్ చీఫ్ మోహన్ నాయక్‌తో కలిసి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మంథని, గోలివాడ, గోదావరిఖని పుష్కర ఘాట్లకు వెళ్లే రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కరాల సమయంలో గోలివాడ సమ్మక్క–సారలమ్మ జాతరకు రోజుకు సుమారు 30 వేల మంది భక్తులు వచ్చే అవకాశముందని, దీనిని దృష్టిలో ఉంచుకుని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. గోదావరిఖని సమ్మక్క–సారలమ్మ జాతర వద్ద ఇప్పటికే 50 శాతం శాశ్వత పనులు పూర్తయ్యాయని, స్నాన ఘాట్, కళ్యాణ కట్ట, పిండప్రదానం చేసే స్థలాల ఏర్పాట్లు రోజుకు లక్ష మంది భక్తులు వచ్చినా సరిపడేలా ఉండాలని సూచించారు. సుందిళ్లలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తులు చేపట్టి, బ్యారేజ్ వద్ద రహదారిని డబుల్ లైన్ చేయాలని ఆదేశించారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశముందని పేర్కొంటూ, సురబండేశ్వర్ స్వామి ఆలయం నుంచి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని చెప్పారు. మంథని పట్టణంలోని అన్ని దేవాలయాలకు అంతర్గత రహదారులు నిర్మించాలని, పుష్కర ఘాట్ వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని కూడా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ బావ్ సింగ్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు

# అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ

- **పిహెచ్ సి మత్తమాల వైద్యాధికారి: డాక్టర్ శరత్ కుమార్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 10/అక్షరంన్యూస్:
ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి స మగ్ర అవగాహన అవసరమని మత్తమాల పిహెచ్ సి వైద్యాధికారిడాక్టర్ శరత్ కుమా ర్ పేర్కొన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోశుక్రవారం ఎల్లా రెడ్డి పట్టణ కేంద్రంలోని హెల్త్ అండ్ వెల్ నె స్ సెంటర్ లో అవగాహన కార్యక్రమాన్ని ని ర్వహించారుఈ సందర్భంగాఆయన మా ట్లాడుతూ ఎయిడ్స్ పై సరైన అవగాహన క ల్పించడంఅత్యంతఅవసరంఅనిపేర్కొన్నా రుసరైనసురక్షితపద్ధతులనుఅనుసరించ డం అవసరమైన సందర్భాల్లో హెచ్ఐవి ప రీక్షలుచేయించుకోవడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనేగుర్తించిచికిత్స పొందవ చ్చన తెలిపారుఈకార్యక్రమంలోఆయనతో పాటు ఎంఎల్ హెచ్ పి సచిన్ ఏఎన్ఎం లు సరితసుధాఆశావర్కర్లు టి మంజుల ప్రమీ ల అంజవ్వ తదితరులు పాల్గొన్నారు



# పేదమధ్యతరగతివిద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- **ఎంఎల్ఏ : మదన్ మోహన్ రావు**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 10/అక్షరంన్యూస్:
పేదమధ్యతరగతి విద్యార్థు లకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభు త్వ లక్ష్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు ఎల్లారెడ్డి డివిజన్ లింగంపేటమండలకేంద్రంలోనిమోతేగ్రామం లో200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనానికి జహీరాబాద్ ఎంపీ సురే ష్ షట్కార్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి కలెక్టర్ ఆశి ష్ సాంగ్వన్ ఎ స్ ్ప ి రా జే ష్ చంద్రతోకలిసిభూ మి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా





మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పా ఠశాల ద్వారా పేదమధ్యతరగతి విద్యార్థు లకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యం తో మోతె గ్రామాన్ని కేంద్రంగా తీసుకుని 8 మండలాల విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఈ ప్రాజెక్టునుఏర్పాటు చేసి నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో జహీరా బాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ఎమ్మెల్సీ అంజి రెడ్డిజిల్లాకలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఎస్పీ రాజే ష్ చంద్ర జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుఆలే మల్లి కార్జున్ తదితరులుఅధికారులువివిధ మం డలాలకు చెందినకాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా"ఆధ్యాత్మిక, నైతిక మరియు మేధోపరమైన పరిపూర్ణతకు మార్గం

- **జ్ఞానాన్ని పొందడం ప్రతి ముస్లింపై ఉన్న విధి ప్రవక్త మొహమ్మద్ (సఅసం)**
- **ఎప్రిల్.25 నుండి కొత్తగూడెం జామియా మస్జిద్ నందు సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ ప్రారంభం ఇమాం ముఫ్తీ: యాకుబ్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఎప్రిల్ 10/అక్షరం న్యూస్: ఇస్లాంలో విద్య (తాలీమ్) అనేది కేవలం అక్షరాస్యత లేదా వృత్తిపరమైన నైపుణ్యం మాత్రమే కాదు, అది వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక, నైతిక మరియు మేధోపరమైన పరిపూర్ణతకు మార్గం అని జామియా మస్జిద్ ఇమాం ముఫ్తీ యాకుబ్ ఉద్బోధించారు. కొత్తగూడెం పట్టణ రైల్వే స్టేషన్ పరిధిలోనీ జామియా మస్జిద్ నందు పవిత్ర శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ప్రసంగంలో ముఫ్తీ యాకుబ్ తన (ఖుద్బా) ప్రసంగంలో మాట్లాడుతూ విద్యను అభ్యసించేందుకు వయస్సుతో పనలేదని, దివ్య ఖురాన్ మరియు ప్రవక్త మొహమ్మద్ సఅసం బోధనలను చదవడం వ్రాయడం నేర్చుకునేందుకు మీకు నేర్పేందుకు మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, ఇందులో భాగంగానే జామియా మస్జిద్ నందు 7సం నుండి పెద్ద పిల్లల వరకు ఎప్రిల్.25నుండి సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ఎప్రిల్ 25 నుండి ప్రారంభం కానున్న సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ లో మీ పిల్లలకు దివ్య ఖురాన్ , ఉర్దూ భాషా పై తర్ఫీదు ఇవ్వబడుతుందని , ఇందు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ లో నెల రోజుల పాటు పంపాలని పిలుపునిచ్చారు.

## ఇస్లాంలో విద్య కు అధిక ప్రాముఖ్యత

జ్ఞానాన్ని అన్వేషించడం ప్రతి ముస్లింపై విధి" అనే ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధన విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందనీ స్పష్టం చేశారు. సత్ సమాజ నిర్మాణంలో నిర్మాణాత్మకమైన, న్యాయమైన నవ సమాజం కోసం విద్యను వ్యునాదిగా ఇస్లాం భావిస్తుందనీ పేర్కొన్నారు. ఇస్లామిక్ విద్య అనేది ఒక నైతిక చట్రం, ఇది వ్యక్తులను బాధ్యతాయుతమైన, దైవభీతి గల, మరియు సమాజానికి సేవ చేసే ఉత్తమ పౌరులుగా మారుస్తుందని, తద్వారా సత్ సమాజ నిర్మాణం జరుగుతుందనీ అన్నారు.
ఇస్లాంలో విద్య కు అధిక ప్రాముఖ్యత కలదనీ ఇందుకు దివ్య ఖురాన్ బోధనలు ఆదర్శం అన్నారు. దివ్య ఖురాన్ అవతరణ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ను చదవమని ఆదేశం "ఇఖ్రా "తో ప్రారంభమవుతుందనీ , సూరహ్ అల్– అలఖ్ యొక్క మొదటి ఐదు ఆయతులు చదవడం, రాయడం మరియు జ్ఞానాన్ని పొందడం మానవ అభివృద్ధి మరియు ఇస్లామిక్ జీవన విధానానికి పునాదిగా వివరించబడినవనీ ఉద్బోధించారు. "చదువు, సృష్టించిన నీ ప్రభువు పేరుతో. మనిషిని ఆయన నెత్తుటి గడ్డతో సృష్టించారు. చదువు! నీ ప్రభువు పరమ ఉద్దాతుడు. ఆయన కలము మూలంగా జ్ఞాన బోధ చేసాడు. మనిషి, ఎరుగని ఎన్నో విషయాలను అతనికి తెలియ పరిచాడు. (దివ్య ఖురాన్ 96: 1–5)""ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రకటించారు:"జ్ఞానాన్ని పొందడం ప్రతి ముస్లింపై ఉన్న విధి." (సునన్ ఇబ్న్ మాజా, హదీసులు 224)"విద్యతోనే సత్ సమాజ నిర్మాణం అనేది ఒక నిరంతర ప్రక్రియ, ఇది వ్యక్తిని జ్ఞానవంతులుగా, నైతిక విలువలు కలిగిన పౌరులుగా తీర్చిదిద్ది, తద్వారా ఉత్తమ సమాజాన్ని నిర్మిస్తుంది. సత్ సమాజ నిర్మాణంలో విద్య యొక్క కీలక పాత్రను ఈ క్రింది అంశాల ద్వారా అర్థం చేసుకోవచ్చు, విద్య అంటే కేవలం పాఠశాలల్లో, కళాశాలల్లో పుస్తకాలు చదవడం లేదా పరీక్షల్లో మార్కులు సాధించడం మాత్రమే కాదు. అది మనస్సును, ఆలోచనలను, ప్రవర్తనను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ఒక గొప్ప జీవన విధానం. ఇందులో భాగంగానే వేసవి సెలవుల్లో మీ పిల్లలకు మంచి నడవడిక, దైవ భీతి పెంపొందించేందుకు సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.




# రామగుండం అక్బర్ నగర్లో గంజాయి రవాణా నిందితుల అరెస్ట్

- **నలుగురు నిందితులను పట్టుకున్న రామగుండం పోలీసులు -- 20 కిలోల గంజాయి స్వాధీనంలి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్దపెల్లి డిసిపి గోదావరిఖని ఏసీపీ రమేష్ తో కలిసి పత్రిక సమావేశం ఏర్పాటు చేసి అంతర్రాష్ట్ర గంజాయి రవాణా నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించారు. రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్బర్ నగర్ వద్ద రామగుండం ఎస్ ఐ సంధ్య రాణి సిబ్బంది తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా రామగుండం రైల్వే స్టేషన్ నుండి అనుమానాస్పదంగా బ్యాగులతో కనిపించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వివరాలు అడగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చి తనిఖీ చేయగా బ్యాగ్ లలోని 20కిలోల డ్రై గంజాయి గుర్తించడం జరిగింది వెంటనే వారిని అదుపులోకి తీసుకోని అనంతరం అతన్ని విచారించగ ఒరిస్సా రైల్వే స్టేషన్ లో గుర్తుతెలియని వ్యక్తుల దగ్గర కొనుగోలు చేసినాము అని వారి పేర్లు విపిన్ కుమార్, దీపక్, వికాస్ కుమార్, మైనర్ అని తెలిపి వారి వద్ద కూడా గంజాయి ఉన్నదని తెలపగ అందరి వద్ద నుండి 20 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో అమ్ముతామని తెలపడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది అని డీసీపీ తెలిపారు.

1. మైనర్
2 . విపిన్ కుమార్, తండ్రి: కమలేష్ కుమార్, వయస్సు: 25 సంవత్సరాలు, నివాసం: కరాహి, ఔరయ్య, ఫాఫుండ్, ఉత్తర ప్రదేశ్ –
3. దీపక్, తండ్రి: మహేంద్ర సింగ్, వయస్సు: 25 సంవత్సరాలు, నివాసం: కరాహి, ఔరయ్య
4. వికాస్ కుమార్, తండ్రి: కైలాస్, వయస్సు: 20 సంవత్సరాలు, నివాసం: కరాహి, ఔరయ్య, ఫాఫుండ్, ఉత్తర ప్రదేశ్ –

వివరాల్లోకి వెళితే...
ఉత్తర ప్రదేశ్ ని కి చెందిన విపిన్ కుమార్, దీపక్, వికాస్ కుమార్, మైనర్ బాలుడు కూలి పని చేస్తూ వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోక గంజాయి అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్నారు. ఒరిస్సా రైల్వే స్టేషన్లో గుర్తుతెలియని వ్యక్తి దగ్గర వద్ద గంజాయి కొనుగోలు చేసి కేరళ ఎక్స్ప్రెస్ లో ఫరీదాబాద్ కి వెళుతున్న సమయం లో రైల్వే పోలీస్ వారు ట్రైన్ లో తనిఖీ లు నిర్వహిస్తున్నారని దొరికిపోతామని భయంతో రామగుండం రైల్వేస్టేషన్లో దిగి అక్బర్ నగర్ బోర్డు ప్రాంతం లో తిరుగుతుండగా అదే సమయంలో రామగుండం ఎస్ఐ సంధ్యారాణి అక్బర్ నగర్ బోర్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా నలుగురు వ్యక్తులు బ్యాగులతో కనిపించడంతో వారిని ఆపి వివరాలు అడగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో వారిని తనిఖీలు చేయగా వారి బ్యాగులలో గంజాయి ప్యాకెట్లు లభించడం జరిగింది. వెంటనే వారిని అదుపులకు తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించి విచారించి కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని డీసీపీ తెలిపారు.డీసీపీ మాట్లాడుతూ...గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.గంజాయి వినియోగం ఆరోగ్యానికి హానికరమేకాకుండా కుటుంబాల్ని, సమాజాన్ని దెబ్బతీస్తుందని పేర్కొంటూ, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని





# మహిళా బిల్లుతో పాటు..సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !



న్యూఢిల్లీ,ఏప్రిల్10 భారతదేశం స్వాతంత్ర్యం సము పార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్ధత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధినియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్థపై చర్చించాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

# హైదరాబాద్-విజయవాడ మధ్య విమాన సర్వీసు

**ఫ్లై 91 విమాన సర్వీసును ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు**


శ్రీకాకుళం/విజయవాడ,ఏప్రిల్10 హైదరాబాద్ - విజయవాడ మధ్య ప్రయాణించే వారికి శుభవార్త. ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై 91 తన నూతన సర్వీసులను తెలుగు రాష్ట్రాల మధ్య అధికారికంగా ప్రారంభించింది. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడంతో పాటు, సామాన్యులకు విమాన ప్రయాణాన్ని చేరువ చేసే లక్ష్యంతో ఫ్లై 91 సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ నూతన సర్వీసును శ్రీకాకుళం నుంచి వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ఈ సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. తక్కువ ధరలో వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. విమాన సర్వీసును ప్రారంభించిన అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా టైర్-2, టైర్-3 నగరాలను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడం ద్వారా సామాన్యులు కూడా విమానం ఎక్కాలన్న ప్రధానమంత్రి కల నిజమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ - హైదరాబాద్ మధ్య రద్దీ దృష్ట్యా ఈ సర్వీస్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.రోడ్డు మార్గంలో సుమారు 5 నుంచి 6 గంటల సమయం పట్టే ప్రయాణం, విమానం ద్వారా కేవలం 50 నిమిషాల నుంచి గంటలో పూర్తవుతుంది. హైదరాబాద్‌లో ఐటీ రంగం, విజయవాడలో వ్యాపార రంగాలు బలంగా ఉన్న నేపథ్యంలో, ఈ విమాన సర్వీస్ వ్యాపారవేత్తలకు వరంలా మారనుంది. ఫ్లై 91 సంస్థ తన టికెట్ ధరలను ఇతర విమాన సంస్థలతో పోలిస్తే అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు చేస్తోంది. ఈ సంస్థ గోవా కేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రాంతీయ విమానయాన సంస్థ. ఇది ప్రధానంగా తక్కువ దూరం ఉండే నగరాల మధ్య సర్వీసులను నడుపుతోంది. తెలుగు రాష్ట్రాల్లో తమ నెట్‌వర్క్‌ను పెంచుకోవడం ద్వారా ప్రయాణికులకు మరిన్నిసౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కొత్త సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల అటు విజయవాడ ప్రాంత ప్రజలకు, ఇటు హైదరాబాద్ ప్రజలకు రవాణా పరంగా మరిన్ని వెసులుబాట్లు కలగనున్నాయి. ఈ విమాన సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల రోడ్డు ప్రయాణంపై ఒత్తిడి తగ్గనుందని భావిస్తున్నారు.

# ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీపై ఫోకస్

- **రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులతో విస్తుపోయే నిజాలు**
- **75శాతం మంది రౌడీషీటర్లు గంజాయి బానిసలుగా గుర్తింపు**

హైదరాబాద్,ఏప్రిల్10 హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణెలి ధ్యేయంగా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ' ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. భాగ్యనగరంలో పెరుగుతున్న నేరాలకు మత్తు పదార్థాలే కారణమని గుర్తించిన పోలీసులు, రౌడీషీటర్ల పని పట్టేందుకు సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రౌడీషీటర్లను పిలిపించి వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహించారు. నగరంలో ప్రస్తుతం 1,300 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. వారిలో 250 మందికిపైగా డ్రగ్ టెస్టులు నిర్వహించారు. 190 మందికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ రౌడీషీటర్లకు గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన ముఠాలు ఎవరు? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే రీహ్యాబిటేషన్ కేంద్రాలకు తరలిస్తూనే, నగరంలో ఈ మత్తు నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. నగర ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ నిశితంగా గమనిస్తున్న పోలీసులు, వారి ప్రవర్తనలో మార్పులు రావడానికి ప్రధాన కారణం మత్తు పదార్థాలని తేల్చారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 1300 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొదటి విడతలో సుమారు 250 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేసిన 250 మందిలో ఏకంగా 190 మందికి పాజిటివ్ వచ్చినట్లు సమాచారం. అంటే సుమారు 75శాతం మంది రౌడీషీటర్లు మత్తుకు బానిసైనట్లు స్పష్టమవుతోంది. పాజిటివ్ వచ్చిన వారిలో ఎక్కువ మంది గంజాయికి అలవాటు పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నేరస్థులను కేవలం జైలుకు పంపడం ద్వారా మార్పురాదని సీపీ సజ్జనార్ భావించారు. ఈ సమస్యను మూలాల నుంచి తొలగించాలని నిర్ణయించారు. డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన రౌడీషీటర్లను పోలీసులు వెంటనే రీహాబిలిటేషన్ కేంద్రాలకు తరలిస్తున్నారు. వారిని మత్తు నుంచి బయట పడేసి, సాధారణ పౌరులుగా మార్చడమే దీని ముఖ్య ఉద్దేశం. వెస్ట్ జోన్ పరిధిలో 20 మందికి పాజిటివ్ రావడంతో బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వారిని ఉంచి విచారిస్తున్నారు. రౌడీషీటర్లకు గంజాయి, ఇతర డ్రగ్స్ ఎక్కడి నుంచి అందుతున్నాయి?, వీటి వెనుక ఉన్న ప్రధాన నిందితులు ఎవరు? అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. మత్తు పదార్థాల ప్రభావంతో రౌడీషీటర్లు విచక్షణ కోల్పోయి దాడులు, హత్యలు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మత్తులో ఉన్నప్పుడు నేరం చేసేందుకు ఏమాత్రం వెనుకాడకపోవడంతో భాగ్యనగరంలో అశాంతి నెలకొంటోంది. ఈ క్రమంలో డ్రగ్ టెస్టులు నిర్వహించడం ద్వారా వారిని కట్టడి చేయడమే కాకుండా, మత్తు నెట్‌వర్క్‌ను ఛేదించవచ్చని పోలీసులు భావిస్తున్నారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం రౌడీషీటర్లే కాకుండా, డ్రగ్స్ సరఫరా చేసే పెడ్లర్లపై కఠినమైన పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు సిద్ధమవు తున్నారు. నగరంలో శాంతికి విఘాతం కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతను పక్కదారి పట్టిస్తున్న మత్తు మహమ్మారిని అంతం చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. ఈ భారీ ఆపరేషన్ ద్వారా హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# హరివంశ్ నారాయణ సింగ్‌కు మరో ఛాన్స్



- **రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేసిన కేంద్రం**
- **మరోమారు డిప్యూటి ఛైర్మన్ అయ్యే అవకాశం**

న్యూఢిల్లీ,ఏప్రిల్10 రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతు న్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరఫున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించిన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎగువ సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా ఉన్నప్పుడు, సభను సమర్థవంతంగా నడపగలిగే వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. హరివంశ్ ఆ విషయంలో ఇప్పటికే తన సత్తా చాటారు. తాజా నామినేషన్‌తో ఆయన మళ్లీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ ఈ బాధ్యతలు చేపడితే, అది సభకు మరింత గౌరవాన్ని తెస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సీనియర్ జర్నలిస్టుగా హరివంశ్‌కున్న విలువలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు ఉన్న ఆదరణ ప్రభుత్వానికి సానుకూల అంశమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం తగ్గుతున్న కాలంలో, హరివంశ్ నారాయణ్ సింగ్ వంటి సీనియర్ల సేవలను వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామమని తెలిపారు. రంజన్ గొగొయ్ స్థానంలో ఓ అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ రావడం సభ గౌరవాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. హరివంశ్ నారాయణ్ సింగ్ మళ్లీ డిప్యూటీ ఛైర్మన్ బాధ్యతలు చేపడితే.. సభలో చర్చల నాణ్యత మరింత మెరుగుపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఎసి వాటర్ పడడంపై గొడవ

- **అన్నా చెల్లెళ్లపై తండ్రీకొడుకుల దాడి**
- **బ్లేడ్‌తో దాడిచేయడంతో గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

కాకినాడ,ఏప్రిల్10 చిన్న విషయాలకే ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్న ఘటనలు ఎన్నో చూశాం. కూర్చుని మాట్లాడుకోవాల్సిన విషయాల్లో కూడా కత్తులు, రాడ్లతో దాడులకు తెగబడుతున్నారు.ఈ ఘటనల్లో కొందరు గాయాలపాలై బయటపడుతుండగా.. మరికొందరు ఏకంగా ప్రాణాలే కోల్పోతున్న పరిస్థితి. కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఏసీ వాటర్ విషయంపై తలెత్తిన చిన్న వివాదం.. దాడిగా మారి.. ఇద్దరిని తీవ్ర గాయాలపాలయ్యేలా చేసింది. జగ్గంపేట మండలం నెహ్రూ కాలనీలో ఓ ఇంటి వాకిలిలో ఏసీ నుంచి వచ్చే వాటర్ పడుతుందన్న కారణంగా పక్కంటి మహిళ, ఆమె అన్నపై తండ్రీకొడుకులు దారుణాని కి పాల్పడ్డారు. అన్నాచెల్లెలిపై బ్లేడ్‌తో దాడి చేయడంతో వారు గాయపడ్డారు. మొదట ఈ వివాదం చిన్నగా మొదలైనప్పటికీ తరువాత చిలికి చిలికి గాలివానగా మారింది. ఆగ్రహంతో తండ్రీకొడుకులు కలిసి పక్కంటి మహిళ, ఆమె అన్నపై బ్లేడ్‌తో విచాక్షణారహితంగా దాడి చేశారు. ఇద్దరికీ తీవ్ర గాయాలవడంతో వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరికీ వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తండ్రీకొడుకులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏసీ వాటర్ విషయంలో తండ్రీకొడుకులు ప్రవర్తించిన తీరు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు..

ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్

హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి

హైదరాబాద్,ఏప్రిల్10 గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

# డెకాయిట్..అడవి శేష్ కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన

**నటుడు నాని ప్రత్యేక అభినందనలు**



అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ 'డెకాయిట్' శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలో నేచురల్ స్టార్ నాని ఈ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించాడు. అడివి శేష్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ ప్రదర్శన అని, 'డెకాయిట్' ఒక నిజమైన బ్లాక్ బస్టర్ అని ఎక్స్ వేదికగా కొనియడారు. 'డెకాయిట్' సినిమా ప్రీమియర్ చూసిన అనంతరం నాని తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ, 'డెకాయిట్.. ఒక నిజమైన బ్లాక్ బస్టర్! ఈ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అస్సలు మిస్ కావద్దు. అడివి శేష్ అద్భుతంగా నటించాడు, తన కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్. అడివి శేష్‌కు, రచయిత అబ్బూరి రవి గారికి, స్క్రీన్ ప్లే విభాగానికి నా అభినందనలు అని నాని పేర్కొన్నారు. అలాగే హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, 'మృణాల్.. ఈ పాత్రలో నువ్వు చాలా అందంగా లీనమైపోయావు. నీ ఖాతాలో మరో గొప్ప సినిమా చేరింది' అని ప్రశంసించారు. చిత్ర దర్శకుడు షనీల్ డియో పనితీరును, సంగీతాన్ని మరియు విజువల్స్‌ను నాని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ ఈ ఏడాదిలోనే ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని నాని కొనియాడారు. నాని చేసిన పోస్ట్‌పై అడివి శేష్ స్పందిస్తూ, థాంక్యూ సో మచ్ బిగ్ బ్రో. మీ రివ్యూ చూశాక మా టీమ్ అంతా చాలా ఉత్సాహంగా ఉన్నారు. మీ మాటలు నాకు ఎంతో ప్రత్యేకం. నిజంగా నా మనసు నిండిపోయిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమాకు ప్రీమియర్ నుంచే పాజిటివ్ రివ్యూలు వస్తుండటంతో 'డెకాయిట్' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల



ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

## కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా' పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్- కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# కథలో బలం లేకున్నా కథనంలో కొత్తదనం




**డెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్**

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి (కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి 'డెకాయిట్'కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది. హీరో ఎప్పుడైతే కథానాయిక జీవితంలోకి తిరిగి ఎంట్రీ ఇస్తాడో అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. వాళ్లిద్దరూ కలిసి డబ్బు దోచుకునేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ సంఘర్షణ రెట్టింపవుతుంది. ఓ వైపు నాయకానాయికల్ని వెతికి పట్టుకునేందుకు సీఐ స్వామి రంగంలోకి దిగడం.. వాళ్లని




తప్పించుకుని, కథానాయికని పోలీసులకు పట్టించాలని హీరో చేసే ప్రయత్నాలతో ద్వితీయార్ధం థ్రిల్లింగ్‌గా మొదలవుతుంది. క్లైమాక్స్‌ని భావోద్వేగభరితంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో హీరో చేసే త్యాగం 'ప్రేయసి రావే' లాంటి క్లాసిక్ చిత్రాన్ని గుర్తు చేస్తుంది. కాకపోతే ఆ ముగింపును ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారన్న దానిపై చిత్ర ఫలితం ఆధారపడి ఉంది. హరిదాస్ పాత్రలో మాసీ లుక్స్‌లో అడివి శేష్ కనిపించిన విధానం.. తన నటన.. మదనపల్లి యాసలో పలికిన సంభాషణలు అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. యాక్షన్‌తో పాటు భావోద్వేగభరిత సన్నివేశాల్లోనూ అదరగొట్టారు. తన జూలియట్‌గా సరస్వతి పాత్రలో మృణాల్ ఒదిగిన తీరు ఆకట్టుకుంటుంది. అడివి శేష్ రాసుకున్న కథలో కొత్తదనం లేదు. స్క్రీన్‌ప్లేతో తనదైన శైలిలో అక్కడక్కడా మ్యాజిక్ చేసే ప్రయత్నం చేశారు. భీమ్స్ నేపథ్య సంగీతం, పాటలు ఆకట్టుకుంటాయి. ఛాయాగ్రహణం.. నిర్మాణ విలువలు బాగున్నాయి.

# నటుడు ప్రభాస్ లెజెండ్

**దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు**




బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు 'లెజెండ్' అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి 'ధురంధర్ 2' సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. 'ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి' అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా 'ది లెజెండ్' అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# దసరాకు రిలీజ్ చేసేలా ..ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది. కాబట్టి.. దసరాకు ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టే. కాకపోతే.. మేకర్స్ నుంచి ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




## క్రికెట్ లోని వింత రూల్ పై ఫ్యాన్స్ ఫైర్!

ఐపీఎల్ 2026 సీజన్‌లో బుధవారం జరిగిన గుజరాత్ టైటాన్స్ , ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ క్రికెట్ ప్రపంచంలో ఒక పెద్ద చర్చకు తెరలేపింది. చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో గుజరాత్ టైటాన్స్ కేవలం ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. ఆఖరి బంతికి 2 పరుగులు కావాల్సిన సమయంలో కుల్దీప్ యాదవ్ రనౌట్ కావడంతో ఢిల్లీ ఓటమి పాలైంది. అంతకుముందు బంతికి డేవిడ్ మిల్లర్ సింగిల్ తీయడానికి నిరాకరించడం కూడా జట్టు కొంపముంచింది. అయితే, ఈ ఓటమి కంటే కూడా మ్యాచ్ మధ్యలో జరిగిన ఒక సంఘటన ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అంపైర్ చేసిన ఒక చిన్న పొరపాటు వల్ల ఢిల్లీకి రావాల్సిన ఒక పరుగు రాకుండా పోవడమే దీనికి కారణం. ఢిల్లీ ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో రషీద్ ఖాన్ బౌలింగ్‌లో నితీష్ రాణా ప్యాడ్లకు బంతి తగిలింది. అంపైర్ ఎల్బీడబ్ల్యూ గా భావించి వేలు పైకెత్తారు. అంపైర్ నిర్ణయం రాకముందే బ్యాటర్లు ఒక పరుగు పూర్తి చేశారు. నితీష్ రాణా వెంటనే రివ్యూ తీసుకోగా, థర్డ్ అంపైర్ అది నాటౌట్ అని ప్రకటించారు. దీంతో అంపైర్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు కానీ, బ్యాటర్లు తీసిన ఆ ఒక్క పరుగును మాత్రం స్కోరు బోర్డులో చేర్చలేదు. ఎంసీసీ క్రికెట్ చట్టాల ప్రకారం అంపైర్ అవుట్ అని ప్రకటించగానే ఆ బంతి 'డెడ్ బాల్' గా మారుతుంది. ఎంసీసీ లా 20.1.1.3 ప్రకారం, ఒక బ్యాటర్ అవుట్ అయిన వెంటనే ఆ బంతి డెడ్ అయినట్లు పరిగణిస్తారు. అవుట్ కావడానికి కారణమైన సంఘటన జరిగిన క్షణం నుండే ఆ బంతి ప్లేలో లేనట్లు లెక్క. లా 20.6 ప్రకారం, ఒకవేళ తర్వాత థర్డ్ అంపైర్ ఆ నిర్ణయాన్ని తప్పు అని తేల్చినా, అప్పటికే డెడ్ అయిన ఆ బంతిని మళ్ళీ ప్లేలోకి తీసుకురాలేరు. అంటే, అంపైర్ పొరపాటున అవుట్ ఇచ్చినా సరే, ఆ బంతిపై బ్యాటర్లు సాధించిన పరుగులు లెక్కలోకి రావు. ఒకవేళ అది బౌండరీ వెళ్లినా కూడా దానిని రద్దు చేస్తారు.ఢిల్లీ కేవలం ఒక్క పరుగు తేడాతో ఓడిపోవడంతో ఈ రూల్ పై నెటిజన్లు మండిపడుతున్నారు. అంపైర్ చేసిన తప్పుకు ఢిల్లీ జట్టు భారీ మూల్యం చెల్లించుకుందని విమర్శిస్తున్నారు. అంపైర్లు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే వాటికి శిక్ష జట్లు ఎందుకు అనుభవించాలని ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఆధునిక క్రికెట్‌లో టెక్నాలజీ ఇంతగా అందుబాటులో ఉన్నా కూడా, ఇలాంటి నిబంధనల వల్ల మ్యాచ్ ఫలితాలు మారిపోవడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. ఒక్క పరుగుతో మ్యాచ్ ఓడిపోయిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆ డెడ్ బాల్ రూల్ ఒక పీడకలలా మిగిలిపోయింది. ఈ విషయంలో ఐసీసీ పునరాలోచించాలని క్రికెట్ ప్రేమికులు కోరుతున్నారు.

## తమ్ముడికి హ్యాండిచ్చిన సారా టెండూల్కర్..




భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూ ల్కర్ తనయ సారా టెండూ ల్కర్ లక్నోలో సందడి చేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆదివారం జరిగే మ్యాచ్ కోసం ఆమె లక్నోకు వచ్చినట్లు తెలుస్తోంది. లక్నో ఎయిర్‌పోర్ట్‌లో సారా టెండూ ల్కర్‌ను చూసిన మీడియా ప్రతినిధులు.. ఎవరికి సపోర్ట్ చేస్తారంటూ ఆమెను ప్రశ్నించారు. గుజరాత్ టైటాన్స్ జట్టుకా..? లేక తన తమ్ముడు అర్జున్ టెండూల్కర్ ప్రాతినిథ్యం వహిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు మద్దతు తెలుపుతారా? అని ప్రశ్నించారు. సారా టెండూల్కర్ మాత్రం సమాధానం చెప్పకుండా చిరునవ్వుతో వారికి దూరంగా వెళ్లిపోయింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు. తన ప్రియుడు శుభ్‌మన్ గిల్ కోసమే సారా టెండూల్కర్ లక్నోకు వచ్చిందని, గుజరాత్ టైటాన్స్‌కే మద్దతు తెలుపుతుందని కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు జట్టు అయిన లక్నో సూపర్ జెయింట్స్‌కు సపోర్ట్ చేసేందుకు అతను ఏమైనా తుది జట్టులో ఆడుతాడా? అని ప్రశ్నిస్తున్నారు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్‌కు మద్దతు తెలిపేందుకే సారా లక్నోకు వచ్చిందని, లేకుంటే తన తమ్ముడు ప్రాతినిథ్యం వహిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్‌కు మద్దతు తెలుపుతానని మీడియాకు తెలిపేదని ఫ్యాన్స్ అంటున్నారు. ఏది ఏమైనా సొంత తమ్ముడికి సారా టెండూల్కర్ షాకిచ్చిందని, తమ్ముడు అర్జున్ టెండూల్కర్ కంటే ప్రియు డు శుభ్‌మన్ గిల్ ఎక్కువ య్యాడని కామెంట్ చేస్తు న్నారు. సారా టెండూల్క ర్, శుభ్‌మన్ గిల్ పీకల్లో తు ప్రేమలో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగు తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఇద్దరూ తమ ప్రేమ విష యంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ వార్తలను కూడా ఖండించలేదు. ఐపీఎల్ 2026 సీజన్‌లో అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన లక్నో ఆదివారం సొంత గడ్డపై గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. శుక్రవారం సారా టెండూల్కర్ లక్నో ఎయిర్ పోర్ట్‌లో కనిపించడంతో ఈ మ్యాచ్ కోసమే సారా వచ్చిందని అంతా అనుకుంటున్నారు. కానీ ఆమె రాకపై ఎలాంటి క్లారిటీ లేదు. బహుషా అర్జున్ సతీమణి, తన మరదలుకు తోడుగా వచ్చి ఉంటుం దని, అనవసర పుకార్లు పుట్టించ వద్దని సచిన్ ఫ్యాన్స్ కోరుతున్నారు.



# ధోనినే నా రోల్ మోడల్'..

### ముకుల్ చౌదరి కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ అంటేనే అనామక ఆటగాళ్లను రాత్రికి రాత్రే స్టార్లుగా మార్చే వేదిక. 2026 సీజన్‌లో అటువంటి ఒక అద్భుత సంచలనం నమోదైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ బౌలర్లను ఉతికి ఆరేసిన ముకుల్ చౌదరి ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయ్యాడు. కేవలం 27 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీతో లక్నో సూపర్ జెయింట్స్‌కి అద్భుత విజయాన్ని అందించిన ఈ కుర్రాడి వెనుక ఒక స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. ముకుల్ చౌదరి రాజస్థాన్‌లోని






ఒక సాధారణ సైనిక కుటుంబం నుండి వచ్చాడు. అతని తండ్రి భారత సైన్యంలో జవాన్‌గా దేశ సేవ చేశారు. "పోరాటం నా రక్తంలోనే ఉంది" అని ముకుల్ గర్వంగా చెబుతుంటాడు. చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పెరిగిన ముకుల్, తన తండ్రి నుండి మొండి పట్టుదలను నేర్చుకున్నాడు. మైదానంలో ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా లొంగిపోకుండా పోరాడే గుణం అతనికి తన తండ్రి వల్లే వచ్చిందని మ్యాచ్ అనంతరం ముకుల్ భావోద్వేగంతో వెల్లడించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ముకుల్ క్రీజులోకి వచ్చాడు. సునీల్ నరైన్, మిచెల్ స్టార్క్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కోవడం ఏమాత్రం సులభం కాదు. కానీ ముకుల్ ఏమాత్రం బెదరకుండా తన బ్యాట్‌కు పనిచెప్పాడు. మైదానం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతను ఆడిన తీరు చూస్తుంటే ఒక అనుభవం ఉన్న ఫినిషర్ ఆడుతున్నట్లుగా అనిపించింది. ముకుల్ చౌదరి ఎంఎస్ ధోనీకి వీరాభిమాని. "నేను చిన్నప్పటి నుండి ధోనీ భాయ్‌ని చూస్తూ పెరిగాను. మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లి ఎలా ముగించాలో ఆయనను చూసే నేర్చుకున్నాను. నా బ్యాటింగ్ స్టైల్‌లో కూడా ఆయన ప్రభావం ఉంటుంది" అని ముకుల్ పేర్కొన్నాడు. లక్నో జట్టు డైరెక్టర్ టామ్ మూడీ కూడా ముకుల్ బ్యాటింగ్‌ను మెచ్చుకుంటూ.. అతను జట్టుకు దొరికిన అసలైన ఆణిముత్యం అని కొనియాడారు. ముకుల్ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. రాజస్థాన్ దేశవాళీ క్రికెట్‌లో నిలదొక్కుకోవడానికి అతను ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. కనీసం బ్యాట్ కొనుక్కోవడానికి కూడా ఇబ్బంది పడిన రోజులు ఉన్నాయని అతను గుర్తు చేసుకున్నాడు. అయితే తన ప్రతిభను గుర్తించిన లక్నో స్కౌట్స్, అతనికి ట్రయల్స్‌లో అవకాశం ఇచ్చారు. అక్కడ తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో మెప్పించిన ముకుల్, ఇప్పుడు ఐపీఎల్ వేదికపై తన సత్తా చాటుతున్నాడు. ఒక్క ఇన్నింగ్స్‌తో ముకుల్ చౌదరి పేరు ఇప్పుడు సోషల్ మీడియాలో మారుమోగిపోతోంది. రిషభ్ పంత్ నేతృత్వంలోని లక్నో జట్టుకు ఇతను ఒక ప్రధాన అస్త్రంగా మారాడు. తన తండ్రి సరిహద్దులో దేశాన్ని రక్షిస్తే, తాను మైదానంలో పరుగుల వర్షం కురిపించి తండ్రి పేరు నిలబెడుతున్నానని ముకుల్ చెప్పిన మాటలు అభిమానుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. మరిన్ని మ్యాచుల్లో ముకుల్ ఇలాగే రాణించి భారత జట్టులోకి రావాలని ఆశిద్దాం.

## బెంగళూరుపై రాయల్స్‌దే పైచేయి..

- వండర్‌కిడ్ వైభవ్ వీరవిహారం.. రాణించిన జురెల్
- డిఫెండింగ్ చాంపియన్‌కు తొలి ఓటమి

గువాహటి: క్రీజులోకి దిగితే బౌలర్ ఎవరన్నదీ లెక్కచేయకుండా బంతిని బౌలర్ల చేతుల్లో కంటే బౌండరీ లైన్ ఆవలే ఎక్కువసేపు ఉంచుతున్న వండర్‌కిడ్ వైభవ్ సూర్యవంశీ (26 బంతుల్లో 78, 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) మరోసారి ఆకాశమే హద్దుగా చెలరేగడంతో రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్‌లో వరుసగా నాలుగో విజయాన్ని నమోదుచేసింది. వైభవ్‌తో పాటు ధృవ్ జురెల్ (43 బంతుల్లో 81 నాటౌట్, 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) మరో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌తో ఆ జట్టు.. గువాహటిలో డిఫెండింగ్ చాంపియన్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరును 6 వికెట్ల తేడాతో ఓడించి అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఆర్‌సీబీ.. రజత్ పాటిదార్ (40 బంతుల్లో 63, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు తోడు కోహ్లీ (16 బంతుల్లో 32, 7 ఫోర్లు), వెంకటేశ్ అయ్యర్ (15 బంతుల్లో 29 నాటౌట్, 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించడంతో 8 వికెట్ల నష్టానికి 201 రన్స్ సాధించింది.






### వైభవ్ వండర్స్

రాయల్స్ విజయంలో వైభవ్ విన్యాసాలే హైలైట్. పవర్ ప్లేలో అతడు జురెల్ అండగా ఆర్‌సీబీ బౌలర్లపై నిర్ధాక్షిణ్యంగా విరుచుకుపడటంతో ఛేదనను రాజస్థాన్ ధాటిగా ఆరంభించింది. ముంబైతో మ్యాచ్‌లో బుమ్రా, బౌల్ట్ వంటి బౌలర్ల భరతం పట్టిన వైభవ్.. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన ఆసీస్ అగ్రశ్రేణి పేసర్ జోష్ హాజిల్‌వుడ్‌కూ తన బ్యాటింగ్ ప్రతాపాన్ని రుచి చూపించాడు. జైస్వాల్ (13) త్వరగానే నిష్క్రమించినా భువీ తొలి ఓవర్లో రెండు బౌండరీలతో దంచుడుకు ముహూర్తం పెట్టిన వైభవ్.. మూడో ఓవర్ విసిరిన అభినందన్‌కు రెండు ఫోర్లు, సిక్స్‌తో స్వాగతం పలికాడు. ఆ తర్వాత బాధితుడు హాజిల్‌వుడే. ఆ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లకు తోడు డీప్ స్కేర్ లెగ్ మీదుగా బాదిన సిక్స్‌తో 19 రన్స్ వచ్చాయి.


అదే ఊపులో ఈ బీహార్ కుర్రాడు భువీ ఓవర్లో రెండు భారీ సిక్స్‌లతో 15 బంతుల్లోనే ఈ సీజన్‌లో రెండో అర్ధశతకాన్ని సాధించాడు. పవర్ ప్లే ఆఖరు ఓవర్ వేసిన అభినందన్ ఓవర్లో జురెల్.. 4, 6, 4, 6, 4 బాదడంతో ఆరు ఓవర్లకు ఆతిథ్య జట్టు 97/1తో తిరుగులేని స్థితిలో నిలిచింది. డేవిడ్ ఓవర్లో రెండు సిక్స్‌లతో రెచ్చిపోయిన వైభవ్.. కృనాల్ 9వ ఓవర్లో లాంగాన్‌లో కోహ్లీ చేతికి చిక్కడంతో 108 పరుగుల (37 బంతుల్లోనే) రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. కానీ అప్పటికే రాజస్థాన్ విజయం దాదాపుగా ఖాయమైంది. హెట్‌మెయర్, కెప్టెన్ పరాగ్ విఫలమైనా జురెల్.. రవీంద్ర జడేజా (24లి) అండతో లాంఛనాన్ని పూర్తిచేశాడు. జడ్డూ, జురెల్ జోడీ ఐదో వికెట్‌కు 68 రన్స్ జోడించింది.

### రజత్ కెప్టెన్ ఇన్నింగ్స్

వర్షం కారణంగా గంట ఆలస్యంగా ఆరంభమైన మ్యాచ్‌లోమొదట బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీకి టాపార్డర్ నిరాశపరిచినా రజత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. తన వరుస ఓవర్లలో ఆర్చర్.. సాల్ట్‌ను, మూడు బౌండరీలతో జోరు మీద కనిపించిన పడిక్కల్ (14)ను ఔట్ చేయడంతో పర్యాటక జట్టు ప్రారంభంలోనే రెండు వికెట్లు కోల్పోయింది. ఏడు ఫోర్లతో దూకుడుగానే ఆడిన కోహ్లీ.. బిష్ణోయ్ ఐదో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అదే ఊపులో రాజస్థాన్ బౌలర్లు.. కృనాల్ (1), జితేశ్ (5), డేవిడ్ (13)ను పెవిలియన్‌కు పంపడంతో ఆర్‌సీబీ 11 ఓవర్లకు 94/6తో పీకల్లోతు కష్టాల్లో నిలిచింది. ఈ క్రమంలో రజత్.. షెఫర్డ్ (22), వెంకటేశ్ అండగా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ త్రయం.. ఆఖరి ఓవర్లలో రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి ఆ జట్టు భారీ స్కోరుకు బాటలు వేశారు.

## అరుంధతి చౌదరికి స్వర్ణం

భారత క్రీడారంగంలో మరో ధ్రువతార మెరిసింది. అడ్డంకులు ఎన్ని ఎదురైనా, సంకల్పం బలంగా ఉంటే విజయం వరిస్తుందని రాజస్థాన్‌కు చెందిన బాక్సర్ అరుంధతి చౌదరి నిరూపించారు. మంగోలియాలోని ఉలాన్‌బాటర్ వేదికగా జరిగిన ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని దేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటారు. ముఖ్యంగా మూడేళ్ల పాటు గాయంతో పోరాడి, రింగుకు దూరమైన తర్వాత ఆమె సాధించిన ఈ విజయం క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తోందనే చెప్పాలి. అరుంధతి గెలుపుతో ఆమె స్వగ్రామమైన కోటలో పండుగ వాతావరణం నెలకొంది. మంగోలియాలో జరుగుతున్న ఆసియా బాక్సింగ్ ఎలైట్ ఛాంపియన్‌షిప్‌లో అరుంధతి చౌదరి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచారు. గురువారం 70 కేజీల ఫైనల్ మ్యాచ్‌లో ఆమె ప్రత్యర్థి బక్త్? సెడిష్? (కజకిస్థాన్?)పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 4-1 స్కోరుతో ఘనవిజయం సాధించారు. కజకిస్థాన్ వంటి బలమైన దేశాల నుంచి వచ్చిన బాక్సర్లను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడటం సామాన్యమైన విషయం కాదు. నిఖత్ జరీన్, లవ్లీనా బోర్గోహైన్ వంటి వరల్డ్ ఛాంపియన్లతో కూడిన భారత జట్టులో అరుంధతి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.అరుంధతి ప్రయాణం పూల బాట ఏమీ కాదు. మణికట్టుకు తీవ్రమైన గాయం కావడంతో ఆమె దాదాపు మూడేళ్ల పాటు బాక్సింగ్ రింగుకు దూరమయ్యారు. ఈ క్రమంలో ముంబయిలో ఆమెకు రెండు సార్లు శస్త్రచికిత్సలు జరిగాయి. వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా ఆమె చేసిన పోరాటాన్ని ఆమె తండ్రి సురేష్ చౌదరి వనవాసంతో పోల్చారు. గాయం నుంచి కోలుకున్న కేవలం ఆరు నుంచి ఎనిమిది నెలల కాలంలోనే ఆమె మళ్లీ ఫామ్?లోకి రావడం విశేషం. పట్టుదలే ఆమెను మళ్లీ ఛాంపియన్‌గా మార్చింది.అరుంధతి స్వర్ణం గెలిచిన వార్త తెలియగానే కోటలోని ఆమె నివాసం వద్ద కోలాహలం మొదలైంది. ఈ విజయం గురించి ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. "నా కూతురు రాజస్థాన్‌కు మాత్రమే కాదు, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలిచింది" అని తండ్రి సురేష్ చౌదరి ఆనందం వ్యక్తం చేశారు. ఆసియా స్థాయిలో ఇంతటి పోటీని ఎదుర్కొని గెలవడం గర్వంగా ఉందన్నారు. ఆమె తల్లి సునీతా చౌదరి మాట్లాడుతూ నేటి కాలంలో కుమారుల కంటే కుమార్తెలే దేశానికి ఎక్కువ కీర్తిని తీసుకువస్తున్నారని గర్వంగా చెప్పారు.




## బౌలర్ల వైఫల్యంతో కలకత్తా హ్యాట్రిక్ ఓటమి

ఇది అసలైన క్రికెట్ ఆట.. ఇది అసలైన ఐపీఎల్ మజా. వరుసగా జరుగుతున్న మ్యాచ్‌లు నరాలు తెగే ఉత్కంఠతో కొనసాగుతుండగా.. లక్నో సూపర్ జియాంట్స్, కలకత్తా నైట్‌రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్ కూడా అదే స్థాయిలో జరిగింది. ఒక్కో బంతి ఒక్కో మలుపు తిరుగుతూ.. ఫలితం అటు ఇటు తారుమారు అవుతూ చివరకు విజయం లక్నో వైపు నిలవగా.. మరో ఓటమిని ఖాతాలో వేసుకుని ఈ సీజన్‌లో కలకత్తా హ్యాట్రిక్ పరాభవం మూటగట్టుకుంది. వరుస ఓటములతో సతమతమవుతున్న కలకత్తా నైట్‌రైడర్స్ మరో ఓటమిని చవిచూసింది. లక్నో సూపర్ జియాంట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏమాత్రం పోరాటం చేయలేదు. మోస్తరు లక్ష్యాన్ని బౌలర్లు కాపాడడంలో విఫలమయ్యారు. కానీ లక్నో సూపర్ జియాంట్స్ అద్భుతంగా ఆడి ఓటమి నుంచి విజయం వైపుగా మ్యాచ్‌ను మలుపు తిప్పింది. కలకత్తా వేదికగా జరిగిన మ్యాచ్‌లో కలకత్తాపై మూడు వికెట్ల తేడాతో లక్నో విజయం సాధించి పాయింట్లను మెరుగుపర్చుకోగా.. కలకత్తా హ్యాట్రిక్ ఓటములతో చెన్నై సరసన నిలిచింది.సొంతగడ్డపై టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్‌లలో 4 వికెట్లు కోల్పోయి 181 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్యా రహనే 24 బంతుల్లో 41 పరుగులు చేయగా.. వాటిలో 4 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఫిన్ అలెన్ (9) తక్కువ స్కోర్‌కే పరిమితమవగా.. అంగ్‌క్రిష్ రఘువంశీ అద్భుతంగా ఆడి 33 బంతుల్లో 45 పరుగులు చేశాడు. వాటిలో 5 బౌండరీలు, రెండు సిక్సర్లు ఉన్నాయి. కామెరూన్ గ్రీన్ 24 బంతుల్లో 32 పరుగులతో రాణించగా.. రింకూ సింగ్ 4 పరుగులే చేశాడు. ఆఖరులో రావ్‌మన్ పావెల్ చెలరేగి ఆడి 39 పరుగులు చేసి జట్టుకు చెప్పుకోదగ్గ స్కోర్‌ను అందించాడు. వరుస వైఫల్యాలను పొందుతున్న సమయంలో విజయం కోసం భారీ స్కోర్ చేస్తారనుకుంటే మోస్తరు స్కోర్ నమోదు చేశారు. లక్నో సూపర్ జియాంట్స్ బౌలింగ్ చెప్పుకోదగ్గట్టు ఏమీ లేదు. ప్రిన్స్ యాదవ్, సిద్ధార్థ్, దిగ్వేష్ రాఠి, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు. కలకత్తా నిలిపిన లక్ష్యాన్ని బంతులను పూర్తి చేసుకుని 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సూపర్ ఓవర్ వెళ్తుందని భావించగా అనూహ్యంగా ముకుల్ చౌదరి బ్యాటింగ్‌తో అదరగొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. మిచెల్ మార్ష్ (15), కెప్టెన్ రిషబ్ పంత్ (10), నికోలస్ పూరన్ (13), అబ్దుల్ సమద్ (2), షమీ (1) తక్కువ పరుగులు చేయగా.. ఆయుశ్ బదౌనీ, ముకుల్ చౌదరి అద్భుతంగా ఆడారు. 34 బంతుల్లో 54 పరుగులు చేసిన ఆయుశ్.. 7 ఫోర్లు, రెండు సిక్సర్లతో చెలరేగి ఆడాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609